VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : బుధవారం, 26.08.2026
సంపుటి : 09 సంచిక : 78 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

## హైదరాబాద్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇచ్చారు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**
మంత్రి కొండా సురేఖ గారిపైన, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి గారి పై క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి, వైస్ చైర్మన్ శ్యామ్ మోహన్ గార్లు నివేదిక సమర్పించారు.



## ఏడాదిలో దేవాదుల
# ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 25:**



దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి అధ్యక్షతన మంగళవారం నాడు జలసోద లో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ..ప్రాజెక్టు పనులను నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్య ను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

▶ మిగతా 2లో

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. జపాన్ కంపెనీలకు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆహ్వానం

- తెలంగాణలో పెట్టుబడులు సురక్షితంగా, లాభదాయకంగా ఉండేలా సహకరిస్తాం
- జపాన్ సంస్థలతో స్కిల్డ్ మ్యాన్‌పవర్ మొబిలిటీపై మరింత బలమైన భాగస్వామ్యం
- తెలంగాణ యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి
- ఇండియా—జపాన్ వర్క్‌ఫోర్స్ రౌండ్‌టేబుల్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామి
- రైజింగ్ తెలంగాణ 2026 సదస్సుకు



2

- జపాన్ కంపెనీలను ఆహ్వానించిన శక్తి కార్యదర్శి హరిచందన
- భారత్—జపాన్ సంబంధాల బలోపేతంలో వర్క్‌ఫోర్స్ మొబిలిటీ కీలకం: చంద్రు అప్పర్

**ఒసాకా, వెలుతురు ఆగస్టు 25:**

## ఎరువుల ధరలలో వ్యత్యాసం - నేల ఆరోగ్యంపై ప్రభావం

- ఎరువుల ధరలలో వ్యత్యాసంతో యూరియా వైపు మొగ్గుచూపుతున్న రైతులు
- డీఏపీ, కాంప్లెక్స్, యూరియా ధరలను రేషనలైజ్ చేయాలి
- తక్కువ ధరకు దొరికే యూరియా విచ్చలవిడి వినియోగంతో నేల, పంటల నాణ్యతకు ముప్పు
- విదేశాలలో మన పంటల ఉత్పత్తులపై తగ్గిపోతున్న గిరాకి
- ఎరువుల ధరలను రేషనలైజ్ చేయాలని కేంద్రాన్ని ఎన్నిసార్లు



- కోరినా... కానరాని పరిష్కారపు చర్యలు

2

- మోతాదు మించి యూరియా వాడకంపై కేంద్రం ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

## వన మహోత్సవంలో 86 శాతం లక్ష్యం పూర్తి..



10

- మిగిలిన లక్ష్యాన్ని వర్షాలు అనుకూలంగా ఉన్న సమయంలో పూర్తి చేయాలి: మంత్రి సీతక్క
- ఉపాధి హామీ కూలీలకు ప్రతి గ్రామంలో రోజుకు కనీసం 60 మందికి పని కల్పించాలి
- మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలి
- నాటిన ప్రతి మొక్కను సంరక్షించి 100 శాతం మనుగడ సాధించాలి
- చేయూత పెన్షన్ల అర్హతపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలి
- మహిళా సంఘాలు కుట్టే యూనిఫామ్‌లలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 25:**

## ఫీజు రీయంబర్స్ మెంట్ కే దిక్కులేదు.... విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా?

- ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయి
- ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదం
- లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభకు సీఎంకు పట్టదా?
- సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కన్పించడం లేదా?
- ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదిరించడం



- తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించింది దేమిటి?

2

- ఫీజు రీయంబర్స్ బకాయిలవల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా?

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

## ఫీజుల బకాయి — బీజేపీ లడాయి

- కాంగ్రెస్ నిరంకుశ ఆంక్షలను బద్దలు కొడుతూ విజయవంతమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి మహా నిరాహార దీక్ష

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

10



## సెప్టెంబరు 5, 6 తేదీల్లో బీజేపీ పెద్ద ఎత్తున నిరసన దీక్షలు

- ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుంటే అసెంబ్లీ ముట్టడి: బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- ధరణికి మించి 'భూభారతి'లో చీకటి దందా

10



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

## మూసీ ప్రాజెక్ట్ కోసం
# భూ సేకరణ ను వేగవంతం చేయాలి

- ల్యాండ్ పోలింగ్ పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలి..
- ఎఫ్ టీ ఎల్,బఫర్ జోన్,అసైన్డ్ భూముల సేకరణ పైన స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలి..
- ఎంసీఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో మూసీ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమీక్ష..

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**



ఎంసీఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో మూసీ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమీక్ష..హాజరైన సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్ , HMDA కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, GHMC కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన ,రంగా రెడ్డి జిల్లా నారాయణ రెడ్డి,మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు.మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ ను వేగవంతం చేయాలి ..ల్యాండ్ పోలింగ్ పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలి..ఎఫ్ టీ ఎల్,బఫర్ జోన్,అసైన్డ్ భూముల సేకరణ పైన స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలి..న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసుకోవాలి..మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2 కి వీలైనంత త్వరగా టెండర్ లు పిలవాలి.. ప్రాజెక్ట్ లకు అతి తక్కువ వడ్డీ కి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్ లు దృష్టి పెట్టాలి..టీడీఆర్ పైన ప్రతి వారం సమీక్ష జరగాలి..మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలి..కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్ కు మరింత ప్రచారం కల్పించాలి..

## భూసేకరణకు రూ.6 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ

11

- భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులకు నిధుల కొరత రానివ్వం
- అవసరమైన నిధులు తక్షణమే ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధం
- పీడీ ఖాతాల్లో డబ్బులు ఉండటం కాదు...



- భూములు కోల్పోయిన రైతుల చేతికి పరిహారం చేరాలి

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 25:**

## టీపీసీసీ సోషల్ మీడియా ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నవీన్ పెట్టెం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ సమక్షంలో..టీపీసీసీ సోషల్ మీడియా నూతన ఛైర్మన్ నవీన్ పెట్టెం, నేడు అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.




2

## ఎల్ నినో ప్రభావం, NEET-PG ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక రంగం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 25:**

రాష్ట్రంలో నెలకొన్న సీజనల్ పరిస్థితులు, NEET–PG ప్రవేశ పరీక్ష నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

ఈ సందర్భం గా సిఎస్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్య పరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



11

# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

# టీపీసీసీ సోషల్ మీడియా ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన నవీన్ పెట్టెం

ఛైర్మన్‌తో పాటు నూతనంగా నియమితులైన సోషల్ మీడియా కన్వీనర్లు, కోఆర్డినేటర్లు కూడా తమ తమ బాధ్యతలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ, టీపీసీసీ మీడియా ఛైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీ నవీన్ పెట్టెం గారు మాట్లాడుతూ.. "ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, క్షేత్రస్థాయి మరియు గ్రామస్థాయి సమస్యలను పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం, అలాగే 2029లో కాంగ్రెస్ పార్టీని 100 స్థానాలలో గెలిపించి, మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు శ్రమించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.

# ఫీజు రీయంబర్స్ మెంట్ కే దిక్కులేదు.... విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా?

- **హామీలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్ ను మించి పోతున్నారు**
- **తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి**
- **అందులో భాగంగానే బీజేపీ స్టేట్ ఛీఫ్ రామచంద్రరావు "ఫీజు బకాయి బీజేపీ లడాయి" దీక్ష**
- **రామచంద్రరావు 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం**
- **బీజేపీ స్టేట్ చీఫ్ దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారు**
- **రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తాం**
- **భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి**
- **కాంగ్రెస్ సర్కార్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్...**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

''ఉట్టికి ఎగరలేనమ్మా స్వర్గానికి నిచ్చెనలేస్తా'' అన్నట్లుంది ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి వ్యవహార శైలి. తెలంగాణలోని విద్యా సంస్థల్లో కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని ముఖ్యమంత్రి గారు విదేశీ విద్యా సంస్థలను ఇక్కడికి రప్పించాలనుకుంటే కేంద్రం అడ్డుకుంటోందని చెప్పడం హాస్యాస్పదం. రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నా పట్టించుకోని సీఎం గారు ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తామని చెప్పడం సిగ్గు చేటు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్ సహా వేలాది కాలేజీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు సకాలంలో చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత ఐదేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో దాదాపు 15 వేల కోట్ల రూపాయలు బకాయిలుగా పేరుకుపోయాయి. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడిపోయాయి. అధ్యాపకులకు, సిబ్బందికి జీతభత్యాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. అప్పుల పాలయ్యారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు రాక, చేసిన అప్పులు తీర్చలేక ఇప్పటికే అనేక కళాశాలలు మూతపడ్డాయి. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకంపై ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉంది. వీరిలో అత్యధికులు దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల విద్యర్థులే ఉన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం నీరుగారిపోతుండటంతో వీరంతా ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఆయా వర్గాలను ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? ఒకవైపు ఫీజులు చెల్లించకపోతే సర్టిఫికెట్లు ఇచ్చేది లేదని ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంతో విద్యార్థులు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోలేక, పై చదువులు అభ్యసించే అవకాశం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇల్లు, ఆస్తులు అమ్ముకుని ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించి సర్టిఫికెట్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించని విద్యార్థులను కాలేజీ యాజమాన్యాలు పురుగుల్లా చూస్తూ దారుణంగా అవమానిస్తున్నాయి. కాలేజీ యాజమాన్యాలు ఫీజు చెల్లించే విద్యార్థులకు ఒకరకమైన ట్రీట్ మెంట్, ఫీజులు చెల్లించని విద్యార్థులకు మరొక రకమైన ట్రీట్ మెంట్ ఇస్తుండటంతో విద్యార్థులు తీవ్రమైన వివక్ష, మానసకిక క్షోభకు గురవుతున్నారు. అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరించడం దుర్మార్గం. ''ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ (ఓటీఎస్) కింద సెటిల్ చేసే బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తున్నా. ఇకపై ఈ విద్యా సంవత్సరం నుండే విద్యార్థులకు చెల్లించే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ఆన్ టైంలోనే (నిర్ణీత వ్యవధిలో) చెల్లిస్తానని మాట ఇస్తున్నా. ఈ మేరకు ఇక్కడి నుండే ఆర్థిక శాఖకు ఆదేశాలిస్తున్నా''అని రెండేళ్ల క్రితం అసెంబ్లీలో, వివిధ బహిరంగ వేదికల్లో ఫీజు రీయంబ్స్ మెంట్ పై ముఖ్యమంత్రి హోదాలో శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. హామీలివ్వడం మోసం చేయడంలో గత బీఆర్ఎస్ సర్కార్ ను కాంగ్రెస్ ప్రభుత్వం మించిపోయింది. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం కీలకమైన విద్యా వ్యవస్థపట్ల, విద్యార్థులపట్ల, కళాశాలల యాజమాన్యాలపట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి క్షమించరానిది.ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభను, కాలేజీ యాజమాన్యాలు పడుతున్న బాధను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్రరావు గారు ''ఫీజు బకాయి – బీజేపీ లడాయి'' చేపట్టిన దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. రెండ్రోజుల ఈ దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. శ్రీ రామచంద్రరావు 'దీక్ష'కు మద్దతుగా తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారు. ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తు, యాజమాన్యాల మనుగడను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించే వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్రరావు గారి ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుంది. అతి త్వరలోనే శ్రీ రామచంద్రరావు గారి ఆధ్వర్యంలో ఉధృత పోరాటం చేయబోతున్నాం. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

# జపాన్ కంపెనీలకు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆహ్వానం

- **భారత నైపుణ్య మానవ వనరులకు జపాన్‌లో అపార అవకాశాలు: రోహిత్ రావు**

**ఒసాకా, వెలుతురు ఆగస్టు 25:**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కంపెనీలు ముందుకు రావాలని శక్తి మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి ఆహ్వానించారు. జపాన్ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తే అవసరమైన సహకారం, మార్గదర్శకత్వాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. తెలంగాణలో జపాన్ కంపెనీల పెట్టుబడులు సురక్షితంగా, లాభదాయకంగా ఉండేలా అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.ఒసాకాలో Career Consultz వ్యవస్థాపకుడు, CEO రోహిత్ రావు నిర్వహించిన 'Leveraging Indian Talent' ఇండియా–జపాన్ వర్క్‌ఫోర్స్ రౌండ్‌టేబుల్‌లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జపాన్ వ్యాపారవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, విద్యా సంస్థల ప్రతినిధులతో తెలంగాణలో పెట్టుబడులు, నైపుణ్య మానవ వనరులు, ఉపాధి అవకాశాలు, టాలెంట్ మొబిలిటీపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలతో పాటు నైపుణ్యవంతులైన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఐటీ, ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ తదితర రంగాల్లో రాష్ట్రానికి బలమైన టాలెంట్ పూల్ ఉందన్నారు. జపాన్ కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు కొత్త పరిశ్రమలు, ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని కోరారు.పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, ప్రభుత్వ సహకారం అందిస్తూ వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తున్నామని చెప్పారు.తెలంగాణలో సుమారు 600 ఎకరాల్లో కొత్త ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు జపాన్ సంస్థలు ఆసక్తి చూపుతున్న విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ఇది తెలంగాణపై జపాన్ పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో మరిన్ని జపాన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. పెట్టుబడులతో పాటు తెలంగాణ యువతకు జపాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జపాన్ సంస్థలతో కలిసి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. జపాన్‌లో పెరుగుతున్న నైపుణ్య మానవ వనరుల అవసరాలను తెలంగాణ టాలెంట్‌తో అనుసంధానం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. తెలంగాణ యువత కొత్త దేశాలకు, కొత్త వాతావరణాలకు త్వరగా అలవాటు పడే స్వభావం కలిగి ఉంటారని మంత్రి అన్నారు. కష్టపడి పనిచేయడం, కొత్త విషయాలను వేగంగా నేర్చుకోవడం, పనిచేసే సంస్థలు, దేశాల సంస్కృతికి అనుగుణంగా మారడం తెలంగాణ యువత ప్రత్యేకతలని తెలిపారు. జపాన్ కంపెనీల అభివృద్ధికి తెలంగాణ యువత గణనీయంగా దోహదపడగలరని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఆధునిక నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్లే యువతకు ఆయా దేశాల భాషపై పరిజ్ఞానం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకే టామ్‌కామ్ ద్వారా నైపుణ్య శిక్షణతో పాటు భాషా శిక్షణ, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు, పని సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వారా తెలంగాణ యువత అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌లో సులభంగా ఉపాధి పొందేలా సిద్ధం చేస్తున్నామని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జర్మనీతో నైపుణ్య మానవ వనరుల రంగంలో భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుందని మంత్రి తెలిపారు. ఇటీవల జర్మనీ బృందం తెలంగాణలో పర్యటించినప్పుడు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. తెలంగాణ చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను జర్మనీ ప్రతినిధులు ప్రశంసించారని తెలిపారు. జర్మనీలో నైపుణ్య మానవ వనరులకు డిమాండ్ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో తెలంగాణ యువతకు మరిన్ని అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.నైపుణ్య మానవ వనరుల నియామకం, శిక్షణ, ఉపాధి కల్పనలో జపాన్ సంస్థలతో మరింత బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. భారత్–జపాన్ సంబంధాల్లో వర్క్‌ఫోర్స్ మొబిలిటీ కీలక అంశంగా మారుతోందని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు, అంతర్జాతీయ ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో భారత్–జపాన్ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ రౌండ్‌టేబుల్ సమావేశం




దోహదపడుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

### తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి: హరిచందన

TOMCOM ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని శక్తి శాఖ కార్యదర్శి హరిచందన తెలిపారు. అంతర్జాతీయ వర్క్‌ఫోర్స్ మొబిలిటీలో టామ్‌కామ్‌ను విశ్వసనీయ ప్రభుత్వ భాగస్వామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. టామ్‌కామ్‌తో కలిసి జపాన్ కంపెనీలు పనిచేసి తెలంగాణ యువతకు మరిన్ని అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆమె కోరారు. డిసెంబర్ 2026లో నిర్వహించనున్న రైజింగ్ తెలంగాణ సదస్సులో జపాన్ కంపెనీలు, పారిశ్రామికవేత్తలు పాల్గొనాలని ఆహ్వానించారు.

### ఐదేళ్లలో 5 లక్షల మంది అవసరం: చంద్రు అప్పర్

ఒసాకా–కోబేలో భారత కాన్సుల్ జనరల్ చంద్రు అప్పర్ మాట్లాడుతూ.. భారత్–జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో వర్క్‌ఫోర్స్ మొబిలిటీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భారత ప్రధానమంత్రి మోదీ నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రస్తావించారు. ఐదేళ్లలో భారత్–జపాన్‌కు 5 లక్షల మంది మానవవనరులు అవసరమని, అందులో 50 వేల మంది నైపుణ్యవంతులైన సిబ్బంది, ప్రతిభావంతులైన మానవ వనరులు జపాన్‌కు అవసరమవుతారని తెలిపారు. భారత్ నుంచి మరింత మంది నైపుణ్యవంతులైన యువతకు జపాన్‌లో అవకాశాలు కల్పించే దిశగా Career Consultz, TOMCOM చేస్తున్న కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందిస్తామని చంద్రు అప్పర్ హామీ ఇచ్చారు.

### భారత్‌లో వైవిధ్యభరితమైన టాలెంట్ ఉంది: రోహిత్ రావు

Career Consultz వ్యవస్థాపకుడు, CEO రోహిత్ రావు మాట్లాడుతూ భారత్‌లో విస్తృతమైన, వైవిధ్యభరితమైన టాలెంట్ ఉందన్నారు. ఐటీ, ఇంజినీరింగ్ రంగాల్లో భారత ప్రతిభకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్నప్పటికీ, స్కిల్డ్, టెక్నికల్ మ్యాన్‌పవర్‌లోనూ భారీ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జపాన్‌లో ఉపాధి అవకాశాల కోసం భారతీయ యువతకు జపనీస్ భాష, సంస్కృతి, ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. Specified Skilled Worker (SSW) కార్యక్రమం ద్వారా భారతీయ నిపుణులు, నైపుణ్యవంతులైన యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు. నాగోయా డిప్యూటీ మేయర్ యసుయో ఫుకియాగే కార్యక్రమంలో పాల్గొని భారత్–జపాన్ మధ్య సహకారం, నైపుణ్య మానవ వనరుల భాగస్వామ్యంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జపాన్‌కు చెందిన వ్యాపారవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, భారత–జపాన్ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్–జపాన్ (ICCJ) తరపున పరమ్‌జిత్ చద్దా, ఇషు కల్వాని, కాన్సాయ్ జపాన్–ఇండియా అసోసియేషన్ (KJIA) తరపున జునిచి నిషిదా, సుసుము సైటో, NICE తరపున యసుజి కితామురా, FWC–Japan–IHDA ప్రతినిధులు పాల్గొన్నారు. నాగోయా సిటీ, ఒసాకా ప్రిఫెక్చర్‌కు చెందిన అధికారులు కూడా హాజరయ్యారు.

# ఎరువుల ధరలలో వ్యత్యాసం - నేల ఆరోగ్యంపై ప్రభావం

- **వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

ఎరువుల ధరల్లో ఉన్న భారీ వ్యత్యాసం కారణంగా రైతులు తక్కువ ధరకు లభించే యూరియా వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని, ఫలితంగా పంటలకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించలేక నేల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణలో యూరియా వినియోగం గత కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగింది. 2015-16లో 14 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న యూరియా వినియోగం 2025-26 నాటికి 20.70 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ముఖ్యంగా యూరియా, డీఏపీకి అధిక సబ్సిడీ ఉండటంతో వాటి వినియోగం పెరిగింది. ప్రస్తుతం తెలంగాణలో ఎన్‌పీకే వినియోగ నిష్పత్తి 12.6:4.8:1గా ఉండగా, సిఫారసు చేసిన నిష్పత్తి 4:2:1 మాత్రమే .యూరియా 45 కిలోల బస్తా సుమారు రూ.240-266కే లభిస్తుండగా, 50 కిలోల డీఏపీ బస్తా రూ.1,350, 19:9:19 కాంప్లెక్స్ ఎరువుల బస్తా రూ.1,750గా ఉంది. ఈ ధరల వ్యత్యాసం కారణంగా రైతులు పంటకు అవసరమైన పోషకాల సమతుల్యతను పట్టించుకోకుండా యూరియా, డీఏపీని అధిక మోతాదులో వినియోగించే పరిస్థితి ఏర్పడుతోంది.

**అధిక యూరియా వినియోగంతో నేల ఆరోగ్యానికి నష్టం..**

వరి పంటలో సిఫారసు చేసిన మోతాదుతో పోలిస్తే రైతులు అధిక మోతాదులో ఫాస్పరస్, నైట్రోజన్‌ను వినియోగిస్తున్నట్లు గుర్తించారు. మొక్కజొన్నలో సిఫారసు చేసిన మూడు బస్తాల యూరియాకు బదులుగా ఐదు నుంచి పది బస్తాల వరకు యూరియా వినియోగిస్తున్న పరిస్థితి ఉంది. పత్తిలోనూ నైట్రోజన్ వినియోగం సిఫారసు మోతాదుకంటే 10-15 శాతం అధికంగా ఉండగా, పొటాష్ వినియోగం సుమారు 30 శాతం తక్కువగా ఉంది.ఈ అసమతుల్య ఎరువుల వినియోగం వల్ల నేలలో జింక్, బోరాన్ వంటి సూక్ష్మ పోషకాల లోపాలు ఏర్పడటంతో పాటు నైట్రోజన్ లీచింగ్ పెరిగి నేల, నీటి కాలుష్యానికి దారితీస్తోంది. అంతేకాకుండా చీడపీడలు, తెగుళ్ల ఉధృతి పెరిగి రైతులకు సాగు ఖర్చులు మరింత పెరుగుతున్నాయి.అధిక మోతాదులో యూరియా వినియోగం కేవలం నేల ఆరోగ్యానికే కాకుండా పంటల నాణ్యతపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులపై అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను కాపాడుకోవాలంటే ఎరువుల వినియోగంలో సమతుల్యత పాటించడం అత్యంత అవసరం అని మంత్రి అన్నారు.

**ఎరువుల ధరలను రేషనలైజ్ చేయాలి..**

యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల ధరల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించి, రైతులు పంటకు అవసరమైన అన్ని పోషకాలను సమతుల్యంగా వినియోగించేలా ధరల విధానాన్ని రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.ఎరువుల ధరల రేషనలైజేషన్ కోసం కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎటువంటి స్పందన కనిపించడం లేదని మంత్రి తుమ్మల అన్నారు. మోతాదుకు మించి యూరియా వినియోగాన్ని తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.ఒకవైపు ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెబుతూ.. మరోవైపు ఎరువుల ధరలపై రేషనలైజేషన్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదని మంత్రి తుమ్మల అన్నారు. యూరియా తక్కువ ధరకు లభిస్తుండటం, ఇతర ఎరువులు అధిక ధరకు లభిస్తుండటంతో రైతులు సహజంగానే తక్కువ ధరలో లభించే యూరియా వైపు మొగ్గు చూపుతున్నారని, దీని వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు పంటల నాణ్యతపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల ధరల విధానంలో సమతుల్యత తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రైతులు సమతుల్య ఎరువుల వినియోగం వైపు వెళ్లేలా ధరల విధానాన్ని మార్చకుండా, కేవలం యూరియా వినియోగాన్ని తగ్గించాలని రైతులకు సూచించడం వల్ల ఆశించిన ఫలితాలు రావని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి, ఎరువుల ధరలను రేషనలైజ్ చేసి నేల ఆరోగ్యాన్ని, పంటల నాణ్యతను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

**సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువుల వినియోగం..**

రైతులు పంటలకు శాస్త్రవేత్తలు సిఫారసు చేసిన మోతాదులోనే ఎరువులను వినియోగించేలా చూడాలని మంత్రి తుమ్మల వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీకంపోస్ట్, బయోఫెర్టిలైజర్స్ వంటి ప్రత్యామ్నాయ పోషక వనరులను కూడా వినియోగించుకోవాలని సూచించారు. యూరియా, డీఏపీకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపీని సిఫారసు చేసిన మోతాదులో భాగంగా వినియోగించుకోవచ్చని అన్నారు.

**రైతునేస్తం ద్వారా అవగాహన..**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎరువుల సమతుల్య వినియోగం, యూరియా అధిక వినియోగం వల్ల కలిగే అనర్థాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించేందుకు రైతునేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది.మంగళవారం నిర్వహించిన రైతునేస్తం 104వ భాగంలో ఎరువుల వినియోగం, నానో యూరియా వినియోగం తదితర అంశాలపై శాస్త్రవేత్తలు సూచనలు అందించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన Fertilizer Sale App (FFS App) ద్వారా ఎరువుల విక్రయాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో, ఈ యాప్ విధానంపై రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ప్రస్తుతం 22 జిల్లాల్లో ఈ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతుండగా, మిగిలిన జిల్లాల్లోనూ ఈ నెల 27 నుంచి సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నారు. FFS యాప్‌లో రైతులు ఎదుర్కొనే సమస్యలను కేంద్ర ప్రభుత్వం నియమించిన నోడల్ అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎరువుల లభ్యత, వినియోగ విధానం, సమతుల్య ఎరువుల వినియోగంపై నిరంతరం అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

# రైతులకు తాజా వ్యవసాయ సమాచారం, శాస్త్రవేత్తల సలహాలు అందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న "రైతునేస్తం" కార్యక్రమం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

రైతునేస్తం కార్యక్రమం – 104వ భాగం మంగళవారం రోజున రాష్ట్రంలోని రైతులకు తాజా వ్యవసాయ సమాచారం, శాస్త్రవేత్తల సలహాలు అందించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న "రైతునేస్తం" కార్యక్రమం 104వ భాగం మంగళవారం ఉదయం 10.00 గంటల నుండి 11.10 గంటల వరకు ప్రసారమైంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీ డాక్టర్ గోపి, IAS పాల్గొన్నారు. కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సంచాలకులు పరిచయ వాక్యాలతో ప్రారంభించారు. అనంతరం పీజేటీఏయూ, వ్యవసాయ శాఖలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు అందులో ఎరువుల సరఫరాకు సంబంధించి అమలుపరుస్తున్నటువంటి ఫ్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ఎరువులను ఏ విధంగా బుక్ చేసుకోవాలో విపులంగా ఈ వీడియో నందు వివరించడం జరిగింది . ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన వాతావరణం, వర్షపాతం పరిస్థితి, భూగర్భ జలమట్టాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై హైదరాబాద్ వాతావరణ శాఖ శాస్త్రవేత్త డా.శ్రావణి, భూగర్భ జలవనరుల శాఖ జాయింట్ డైరెక్టర్, సాగునీటి శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రమేష్ తమ విశ్లేషణలు వివరించారు. ప్రత్యామ్నాయ పంటలు, ప్రస్తుతమున్న పంటల యాజమాన్యంపై ప్రణాళికలను పీజేటీఏయూ సీనియర్ శాస్త్రవేత్త డా.మహదేవప్ప వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన రైతులు పత్తికి బదులుగా పెసర పంట సాగు చేసి సాధించిన విజయగాథను వివరించారు. వర్షాకాలంలో కోళ్ల పెంపకందారులు ఎదుర్కొనే వ్యాధుల నివారణ, యాజమాన్య పద్ధతులపై రాజేంద్రనగర్ కోళ్ల పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా.కృష్ణ దైదా సూచనలు అందించారు. సమగ్ర ఎరువుల యాజమాన్యంలో భాగంగా నానో యూరియా వినియోగంపై ఇఫ్కో ప్రతినిధి మహేష్ రెడ్డి, పీజేటీఏయూ ప్రొఫెసర్ డా.మాధవీలత తమ సూచనలు తెలియజేశారు. ఫ్రేమ్ వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్టు వ్యవసాయ శాఖ సంచాలకులు తెలిపారు. ఈ యాప్ విధానంపై క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం 22 జిల్లాల్లో ఈ యాప్ ద్వారా ఎరువుల అమ్మకాలు జరుగుతున్నాయని, మిగిలిన జిల్లాలకు కూడా ఈ నెల 27వ తేదీ నుండి ఈ యాప్ ద్వారా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ఏడు వరి సన్న రకాలు పండించిన రైతుల నుండి కొనుగోలు చేసి వారికి 500 బోనస్ అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఆ విత్తనాలు వేసిన రైతులు కొనుగోలుకు సంబంధించిన కొనుగోలు వివరాలను సంబంధిత డీలర్ల వద్ద నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డీలర్ల వద్ద కొనుగోలు చేయని సొంత విత్తనాలను వాడిన రైతులు స్వీయ ధృవీకరణ పత్రం అందజేసి వ్యవసాయ విస్తీర్ణాధికారి వద్ద ఆన్లైన్లో సాగు వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా రైతులను కోరారు ఈ రెండు అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బజార హత్నూర గ్రామానికి చెందిన రైతు బాలే శంకర్ తన పది ఎకరాల్లో ప్రతి పంటకు నానో యూరియాను వినియోగించినట్టు, ఆ అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. కార్యక్రమం చివరిలో శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా సంభాషించి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు, సూచనలు తెలియజేశారు. రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి ప్రయోజనం పొందాలని వ్యవసాయ సంచాలకులు కోరారు .



**డాక్టర్ బి గోపి .ఐఏఎస్**
**సంచాలకులు**
**వ్యవసాయ శాఖ**
**తెలంగాణ**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 25:**
**దేశంలో యూపీ ఐ లావాదేవీలు ప్రారంభించి 10సంవత్సరాలు పూర్తి అయినా సందర్బంగా కరీంనగర్**



**చైతన్యపురి లో టీ షాప్ లో కార్పొరేటర్ లతో కలిసి టీ తాగి యూపీ ఐ పేమెంట్ చేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.**

# ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక మిలాద్ ఉన్ నబీ' పండుగ శుభాకాంక్షలు

- **తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**



'మిలాద్ ఉన్ నబీ' పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకునే ఈ పవిత్ర దినం ముస్లింలకు ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రవక్త మహ్మద్ బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం, ధర్మ బద్ధమైన జీవన విధానం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన సందేశాలు ప్రపంచ శాంతి, సామరస్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ము స్లింల సామాజిక, ఆర్థిక, విద్యారంగాల అభ్యు న్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుం దని భరోసా ఇచ్చారు.

ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృ ద్ధికి ప్రజా పాలనలో ప్రభుత్వం అత్యంత ప్రా ధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ము స్లింల సామాజిక, ఆర్థిక, విద్యారంగాల అభ్యు న్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుం దని భరోసా ఇచ్చారు.

మిలాద్ ఉన్ నబీ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృ త్వాన్ని నింపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి వడివడిగా అడుగులు

- **15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి**
- **అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలో**
- **ఈ నెల 28 నుంచి 31 వరకు పారదర్శకంగా లక్కీ డ్రా**
- **మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం**
- **సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:-**

హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్య మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40 ,90 0 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు. ఈ నెల 28, 29, 30, 31 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 28వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 29న కౌకూర్, పాటిగడ్డ, జల్‌పల్లి, కుల్సుంపుర , 30న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్ఐజి కాలనీ), నందిముసలిగుడ, 31వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్&బి క్వార్టర్స్,పోచారం (ఎల్ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు.



**మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల ఎంపిక**

క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబం ధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు . ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్ మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడం లోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాది త ప్లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20–25 గజాల భూమిని లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్ధిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు. ఇంత విలువైన ఆస్తిని పేద కుటుం బానికి అందించడంతో పాటు, ఇంటి నిర్మాణా నికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తోందని లబ్ధిదారుడి వాటా కేవలం రూ.6 లక్షలు మాత్రమే, అది కూడా నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించామన్నారు. జీవితాంతం అద్దె ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నుంచి ఒక పేద కుటుం బాన్ని బయటకు తీసుకువచ్చి, నగరం లోనే సొంతింటి నిలబెట్టడమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యమన్నారు.

# గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

- **ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

శాసన పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం రోజున జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మరియు మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశం.హాజరైన శాసన పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ గారు. హాజరైన ST వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మీ, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి, హాజరైన బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణేష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.హాజరైన మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మీ, వాణీ దేవి.హాజరైన శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి. ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపిన చైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ..శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి.గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్ధిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నది.గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలి.సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ..లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలి. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాధించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది.తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి. మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థి తులు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహిం చాలి.శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ ..శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి.బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి.క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవి.




# బీపీ మండల్ 108 వ జయంతి ని ఘనంగా నిర్వహించిన మేకపోతుల నరేందర్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

బీపీ మండల్ 108వ జయంతి సందర్భంగా బీసీ భవన్ హిమాయత్ నగర్ లో మండల్ మహనీయుడికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, బీపీ మండల్ గారి కృషి వల్లనే బీసీలకు 27% రిజర్వేషన్లు దక్కాయని అయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ నగిరి ప్రవీణ్ కుమార్, పొలాగోని వెంకీ గౌడ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు,




# ఖరీఫ్, రబీ 2025–26 సీఎంఆర్ డెలివరీలను సకాలంలో పూర్తి చేయాలి

- **సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐకి డెలివరీ చేయడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి: అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 25:**

మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి కస్టమ్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి, ఖరీఫ్, రబీ 2025–26 సంవత్సరాలకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (CMR) డెలివరీల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖరీఫ్, రబీ 2025–26కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్ డెలివరీలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. ముఖ్యంగా రా సీఎంఆర్‌ను భారత ఆహార సంస్థ (FCI)కు డెలివరీ చేయడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.మిల్లర్లు తమ వద్ద ఉన్న పెండింగ్ సీఎంఆర్‌ను వెంటనే డెలివరీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. సీఎంఆర్ డెలివరీలలో జాప్యం లేకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశంలో DCSO వనజాత, DMCS హరీష్, సంబంధిత శాఖల అధికారులు, కస్టమ్ మిల్లర్లు పాల్గొన్నారు.



## "పునర్నవి" డాక్యుమెంటరీ ప్రివ్యూ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కోమటి రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో మంగళ వారం నాడు జరిగిన "పునర్నవి" డాక్యుమెంటరీ ప్రివ్యూ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అసాధార ణమైన ధైర్యం, ప్రతిభతో ఎన్నో సవాళ్లను అధిగ మించిన సుమతి చురుకంటి గారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ... Mrs. Telangana, Mrs. India Runner-upగా నిలిచి, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో Gold Medals సాధించిన సుమతి గారు రెండుసార్లు క్యాన్సర్‌ను జయించి, మళ్లీ జీవితాన్ని కొత్తగా ప్రారంభించడం స్ఫూర్తిదాయ కమని పేర్కొన్నారు.ఆమె జీవన ప్రయాణం ప్రతి మహిళకు స్ఫూర్తిగా, ప్రతి పోరాట యోధుడికి ఆశగా నిలుస్తుందని తెలిపారు.జీవితం ఎన్నిసా ర్లు పరీక్షించినా, మళ్లీ నిలబడటమే అసలైన విజయమని మంత్రి పేర్కొన్నారు."పునర్నవి" డాక్యుమెంటరీని రూపొందించిన శ్రీ భీమగాని సుధాకర్ గారికి, శాంతోష్ ఫిల్మ్స్ బృందానికి




మంత్రి అభినందనలు తెలిపారు. సుమతి చురు కంటి గారికి హృదయపూర్వక అభినందనలు తెలిపిన మంత్రి, "పునర్నవి" డాక్యు మెంటరీ ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ. ఇటీవల బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల డబుల్స్‌లో కాంస్య పతకం (Bronze Medal) సాధించిన గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ. ఇద్దరు ప్లేయర్లను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు. కార్యక్రమంలో**




**పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.వి. లక్ష్మి**

## హరీష్ రావు హైటెక్ అవినీతి వైద్య శాఖ మంత్రిగా ఆసుపత్రులతో వ్యాపారం..!- 'X' లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన హరీష్ రావు గారి పాల కంపెనీ "Clients" మెజారిటీ ఆసుపత్రులే ఉన్నాయి. వైద్య శాఖ మంత్రిగా ఉండి ఆసుపత్రులతో వ్యాపారం చేయడం, అది కూడా ఊరూ పేరూ లేని కంపెనీ పేరుతో జరగడం వెనుక అధికార దుర్వినియోగం స్పష్టంగా కనిపిస్తోంది.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అగ్గిపెట్టె రావు "ఆర్థిక ఆరోగ్యం" ఊహించనంతగా మెరుగుపడింది. ఎంతంటే, ఒకనాడు రబ్బరు చెప్పులు వేసుకుని తిరిగిన వ్యక్తి నేడు రాష్ట్రం మొత్తం ఎన్నికల ఖర్చు భరించేంత స్థాయికి ఎదిగాడు.పాల కంపెనీ అగ్గిపెట్టె రావు అవినీతి సామ్రాజ్యంలో ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఆ అవినీతి సామ్రాజ్యాన్ని తవ్వే కొద్దీ సంచలన విషయాలు బయటపడుతున్నాయి.




**వైద్య శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావు, పాల కంపెనీ పేరుతో అనేక ఆసుపత్రులతో వ్యాపారం చేశారు.**

## హాఫీజ్‌పేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆకస్మికంగా తనిఖీ

**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 25:**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. స్వర్ణ కుమారి హాఫీజ్‌పేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరిశుభ్రత తదితర అంశా లను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచే యాలని సూచించారు.ప్రతి రోగికి సకాలం లో వైద్య సేవలు, అవసరమైన మందు లు మరియు ఆరోగ్య సలహాలు అందించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికా రి శ్రీ అక్రమ్, నేషనల్ హెల్త్ మిషన్ అధికారి డా. జ్యోతి బాయి పాల్గొన్నారు.ప్రజారోగ్య పరిర క్షణలో అర్బన్ హెల్త్ సెంటర్ల పాత్ర కీలకమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే



ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని డా.స్వర్ణ కుమారి పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- **రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ జిల్లా, వెలుతురు ఆగస్టు 25:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను రక్షించాలాని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా మొక్కలు నాటి పెంచడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు.వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహో త్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రాంగణం లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ గార్లు పాల్గొని మొక్కలు నాటారు . అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైం దన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు




నాటాలని సూచించారు.సకాలంలో వర్షాలు కురవకపోవడానికి సరైన వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు. వృక్షాలు మానవ మనుగ డకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు.పుట్టిన రోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు. మొక్కలను నాటడం తో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.

### చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడు తూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇప్ప టివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

### వృక్ష సంపదతోనే పర్యావరణ సమతుల్యత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని సూచించా రు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నషా ముక్త్ భారత్ అభియాన్‌పై 'వార్త' మీడియా వర్క్‌షాప్

- **మహేశ్వరంలో నిర్వహించిన పీఐబీ- హైదరాబాద్**

**హైదరాబాద్ పిఐబి వెలుతురు 2026 ఆగస్టు 25:**

పత్రికా సమాచార కార్యాలయం– హైదరాబాద్ ఆధ్వర్యంలో.. మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ)' కార్యక్రమంపై రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మీడియా ప్రతినిధులకు 'వార్త' మీడియా వర్క్‌షాప్‌ను ఈ రోజు నిర్వహించారు.మహేశ్వరం జోన్ డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈగల్ ఫోర్స్ పోలీస్ సూపరిం టెండెంట్ శ్రీ రావుల గిరిధర్ (ఐపీఎస్), పీఐబీ– హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మహేశ్వరం ఎంపీడీవో శ్రీమతి ఎన్. శారదమ్మ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.మహేశ్వరం జోన్ డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్) మాట్లాడుతూ.. "డ్రగ్స్ భూతాన్ని ఎదుర్కొ నేందుకు చట్టపరమైన ఆంక్షలు మాత్రమే సరిపోవు.. ప్రజలందరి భాగస్వా మ్యంతోనే దాన్ని సమర్థంగా కట్టడి చేయగలం" అన్నారు.మాదకద్రవ్య నివారణ చర్యలు ఇళ్లలోనే, బడుల్లోనే మొదలుకావాలన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, సహచరులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సకాలంలో సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా డ్రగ్స్ ముప్పును సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను కాపాడుకోవడాన్ని శాంతిభద్రతల అంశంగా మాత్రమే చూడ లేమన్నారు. వారి ఆరోగ్యాన్నీ, నైపుణ్యాన్నీ, సామర్థ్యాన్నీ పెంపొందించ డంలోనూ ఇది అత్యావశ్యకమన్నారు.మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాలు.. నేడు దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారాయని శ్రీ కె. నారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. మాదకద్రవ్య రహిత భారత్ నిర్మాణం దిశగా ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ధ్రువీకృత సమాచారాన్ని ప్రసారం చేయాలనీ, మాదకద్రవ్యాల దుష్ప్రభా వాలను చెప్పాలనీ, డ్రగ్స్ బారిన పడకుండా యువతను ముందస్తుగానే జాగరూకులను చేయాలనీ, కౌన్సెలింగ్ – పునరావాస సేవలపై ప్రజలకు తగిన సమాచారాన్ని అందించాలనీ మీడియా సిబ్బందిని ఆయన కోరారు. మాదకద్రవ్యాలను అరికట్టే దిశగా సమన్విత చర్యలను వివరించిన ఈగల్ ఫోర్స్ ఎస్పీ 'నషా ముక్త్ భారత్ అభియాన్'పై అవగాహన సదస్సులో తెలంగాణ ఈగల్ ఫోర్స్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రావుల గిరిధర్ (ఐపీఎస్) మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ సమస్య స్థాయిని దాటి.. నేడు తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతల, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించిందన్నారు. ఈ ముప్పును ఎదుర్కొనే దిశగా సంబంధిత భాగస్వామ్య పక్షాలన్నీ సమన్వయంతో కృషి చేయాలన్నారు. జనవరి నుంచి తెలంగాణలో దాదాపు 8 వేల కేజీల గంజాయిని ఈగల్ ఫోర్స్ సీజ్ చేసిందని ఆయన తెలిపారు. దాదాపు 22



రకాల శిక్షణ కార్యక్రమాల ద్వారా 30 వేల మందికి పైగా పోలీసు సిబ్బందికీ, ఇతర శాఖల అధికారులకూ శిక్షణ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఈ సమన్విత చర్యల్లో మీడియా సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బాధ్యతాయుతమైన, సున్నితత్వంతో కూడిన రిపోర్టింగ్ ద్వారా.. యువతలో అవగాహనను పెంపొందించవచ్చనీ, తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చనీ, పునరావాస చర్యలను ప్రోత్సహించవచ్చనీ పేర్కొన్నారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన కేసులను నివేదించేటప్పుడు కచ్చితత్వాన్నీ, సున్నితత్వాన్నీ దృష్టిలో పెట్టుకోవాలని మీడియా సిబ్బందిని కోరారు. ముఖ్యంగా మైనర్ల వివరాలను గోప్యంగా ఉంచాలనీ, మాదకద్రవ్యాల బారిన పడ్డవారి వ్యక్తిగత వివరాలను అనవసరంగా బహిర్గతం చేయొద్దనీ సూచించారు. నషా ముక్త్ భారత్ లక్ష్య సాధనలో.. పోలీసులు – మీడియా మధ్య బలమైన సమన్వయం, జాగరూకతతో కూడిన ప్రజల భాగస్వామ్యం అత్యా వశ్యకమని ఆయన వ్యాఖ్యానించారు. పీఐబీ– హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ ప్రారంభోపన్యాసం చేశారు. "డ్రగ్స్ ముప్పు ఇకపై వ్యక్తిగత సమస్యో, కుటుంబ సమస్యో కాదనీ, నేడు ఇదొక తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతల, జాతీయ భద్రతా సవాలుగా పరిణ మించింది" అని ఆయన అన్నారు. 'వార్త' వర్క్‌షాప్ ద్వారా.. కచ్చితమైన సమాచారమూ, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ విధానాలతో జర్నలిస్టులను సన్నద్ధులను చేయడమే పీఐబీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా వారు నషా ముక్త్ భారత్ అభియాన్‌కు అర్థవంతంగా దోహదపడి, మాదక ద్రవ్యాల వ్యాప్తిని నివారించడంలో దోహదపడతారన్నారు. అనంతరం వక్తలతో... జర్నలిస్టులు మాట్లాడారు. కార్యాచరణ సమస్యలు, పునరావాస సేవల లభ్యత, మాదకద్రవ్యాల సంబంధిత కథనాల రిపోర్టింగ్ వంటి విషయాలపై వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.పీఐబీ– హైదరాబాద్ మీడియా– కమ్యూనికేషన్ అధికారి శ్రీమతి వర్గంటి గాయత్రి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 60 మంది మీడియా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆరుట్లలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

- **సహజ పద్ధతిలో దుస్తులు ఎలా వాసింగ్ చేసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించిన విద్యార్థులు**



**మంచాల వెలుతురు ఆగస్టు 25:**
మంచాల మండలం ఆరుట్లగ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం విద్యార్థులు గత కొన్ని రోజులుగా ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాల.దు స్తులు మరియు వస్త్రాలు విభాగానికి చెందిన విద్యార్థులు గ్రామీణ అవగాహన పని అనుభవ కా ర్యక్రమంలో భాగంగా గ్రామస్థులకు సహజ పద్ధతిలో యాంటీబ్యాక్టీరియల్ వాషింగ్ అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈకార్యక్రమంలో వేప ఆకులు జామ ఆకులు సీతా ఫలం ఆకులు వంటి సహజంగా లభించే ఆకులను ఉపయోగించి యాంటీబ్యాక్టీ రియల్ వాషింగ్ కోసం ద్రావణాన్ని ఎలా తయారు చేయాలో విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు ముందుగాఆ కులను శుభ్రంగా కడిగి మెత్తగా గ్రైండ్ చేసి నీటిలో కలిపి వడకట్టి సహజ ద్రావణాన్ని తయారు చేసే విధానాన్ని వివరించారు ఈ ద్రావణాన్ని దుస్తుల శుభ్రతలో ముఖ్యంగా దుస్తులలోమరియు శరీరానికి దగ్గరగా ధరించే వస్త్రాల సంరక్షణలో ఎలా ఉప యోగించాలో వివరించారు సహజం గా లభించే ఆకులను ఉపయోగించడం వల్ల గృహస్థాయిలో సులభంగా అందుబాటులో ఉండే పదార్థాలతో వస్త్రాల పరిశుభ్రతను మెరుగుపరచుకోవచ్చని తెలిపారు అలాగే దుస్తులను ప్రతిరో జూ లేదా అవసరానికి అనుగుణంగా శుభ్రంగా ఉతకడం ఉతికిన తర్వాత పూర్తిగా ఎండలో ఆ రబెట్టడం తడిగా ఉన్నదుస్తులను ఎక్కువసేపు ఉంచకపోవడం వ్యక్తిగత దుస్తులను ఇతరులతో పంచు కోకపోవడం వంటి పరిశుభ్రతా పద్ధతులను పాటించాలని విద్యార్థులు సూచించారుసహ జ పదార్థాలను ఉపయోగించే ముందు వస్త్రంలోని చిన్న భాగంపై పరీక్షించి వస్త్ర రకానికి అనుగు ణంగా పద్ధతిని ఎంచుకోవాలని వివరించారుగ్రామస్థులు ఈకార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొనిసహ జ యాంటీబ్యాక్టీరియల్ వాషింగ్ తయారీ మరియు వినియోగానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో దుస్తుల పరిశుభ్రతవ్యక్తిగ త ఆరోగ్యం సహజ వనరుల వినియోగం గృహస్థాయిలో తక్కువ ఖర్చుతో వస్త్ర సంరక్షణ మరి యు పర్యావరణహిత పద్ధతులపై అవగాహన పెంపొందింది సహజంగా లభించే వనరులను సద్వినియోగం చేసుకుంటూ దుస్తులను శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు ప్రజలకు వివరిం చారు ఈకార్యక్రమంలో గ్రామప్రజలు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో బెస్ట్ ఈ పీకే పత్రం అందజేత మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీ సుధా

- **అభినందన పత్రం అందుకోవడం గర్వకారణంగా ఉంది ప్రముఖ సంఘ సేవకులు కండక్టర్ బజార్ బిక్షపతి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 25:**
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు ఆ ర్టీసీ కండక్టర్ బజార్ బిక్షపతి మంగళవారం బెస్ట్ ఈ పీకే తెచ్చినందుకు మహేశ్వరం డిపో మేనే జర్ లక్ష్మీ సుధా చేతులమీదుగా అభినందన పత్రం అందుకోవడం జరిగింది.జనవరి నుండి జూ లై వరకు బెస్ట్ ఈపీకే తెచ్చినందువలన ప్రశంస పత్రం అందించడం జరిగింది ఈసందర్భంగా డి ఎం లక్ష్మి సుధా మాట్లాడుతూ డిపోలో కూడా అందరూ మంచిగా ఈపీకే తీసుకురావడానికి కృషి చేయాలని ఎవరిడ్యూటీలు వాళ్ళు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు ఈ సందర్భంగా బి క్షపతి మాట్లాడుతూ మన ముందు కూడా మరింత మంచిగా ఈపీకే తీసుకురావడానికి కృషి చే స్తానని కండక్టర్ తెలిపారు ఈ అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచింది అన్నారు.



## మంచాల మండల కేంద్రంలో ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం

- **ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి**
- **మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్**

**మంచాల వెలుతురు ఆగస్టు 25:**
మంచాల మండలం కేంద్రంలో వనమహోత్సవం సందర్భంగా మంచాల గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు మండల అధి కారులు గ్రామస్తులు విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు ఈసందర్భంగా పర్యావరణ పరిరక్ష ణలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు పచ్చద నం పెంపొందించి భావితరాలకు ఆరోగ్య కరమైన పర్యావరణాన్ని అందించేందుకుఅందరూ భా గస్వాములు కావాలని సూచించారు ఈకార్యక్రమంలో మంచాల మండల ఎంపీడీవో వసంతలక్షి తహసిల్దార్ ప్రసాద్ మండల విద్యాధికారి రాందాస్ ఏపీఏం శేఖర్ గౌడ్ మంచాల మండల సీఐ మధు తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎడ్మ నరేందర్ రెడ్డి ఏపిఓ ఆంజనేయులు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయ తీ వార్డుసభ్యులు గ్యార జంగయ్య నీళ్ల పారిజాత కృష్ణ గడ్డం పారిజాత బాబయ్య టిపి శేఖర్ నాయ కులు గ్యార జగన్ నారెడ్డి ఏర్పుల నరసింహ ఏర్పుల అశోక్ పొనగంటి సంపత్ యువత గ్యార శరత్ రావుల ఆనంద్ పొదుపు సంఘాల వివో లు ఫీల్డ్ అసిస్టెంట్ కు మారస్వామి సిబ్బంది పాల్గొన్నారు.



## టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌ను కలిసిన పులిజాల రవికుమార్

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 25:**
గాంధీ భవన్‌లో టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పెట్టం నవీన్‌ను పులిజాల రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా TPCC సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పులిజాల రవికుమార్ మాట్లాడుతూ, కొత్త బాధ్యతలతో టీపీసీసీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. పెట్టం నవీన్ నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని పులిజాల రవికుమార్ వ్యక్తం చేశారు.



## మన్సూరాబాద్‌లో సంతు వ్లాగర్స్ వీసా కన్సల్టెన్సీ, తాన్విక్ రియల్ ఎస్టేట్ ప్రారంభం

**ఎల్‌బీనగర్ వెలుతురు ఆగస్టు 25:**
కామినేని ఆసుపత్రి వెనుక వైపున ఉన్న మన్సూరాబాద్ రోడ్డులో సంతు వ్లాగర్స్ వీసా కన్సల్టెన్సీస్ మరియు తాన్విక్ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సంస్థల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంస్థల యజమానులు సంతోష్, శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి దేవరకొండ టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ అభిషేక్ నాయక్, యూత్ టీఆర్ఎస్ నాయకుడు సాయి నాయక్‌తో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా సంస్థల యజమానులు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో తమ సంస్థలను ప్రారంభించినట్లు తెలిపారు. సంతు వ్లాగర్స్ వీసా కన్సల్టెన్సీస్ ద్వారా విదేశీ విద్య, ఉద్యోగాలు, వీసా సంబంధిత సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే తాన్విక్ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ ద్వారా రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సేవలను అందించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన సంస్థలు మంచి పేరు సంపాదించుకుని మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సంస్థల యజమానులు సంతోష్, శ్రీనివాస్ చారిలకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.



## దాద్ పల్లి గ్రామం వెంకటేశ్వర తండాలో 3లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన గ్రామసర్పంచ్

- **దాద్ పల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తా గ్రామ సర్పంచ్ నేనావత్ శాంతి రాజునాయక్**

**మంచాల వెలుతురు ఆగస్టు 25:**
మంచాల మండలం దాద్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర తండాలో 3లక్షల రూ పాయలతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన గ్రామసర్పంచ్ నేనావత్ శాంతిరా జు నాయక్ ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మాట్లాడుతూ వెంకటేశ్వర తండాలో మురుగు నీటి స మస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఇండ్లు సిసి రోడ్లు మంచినీటి సమస్యతో పాటు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు ఈఅభివృద్ధి పనులు చేయిస్తున్నాం అని అన్నారు గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలకు అను గుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని సర్పంచ్ శాంతి రాజానాయక్ అన్నారు అం దర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడంతో తండా ప్రజలు హర్షంవ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పి లక్ష్మ ణ్ హిరాలాల్ రమేష్ లక్ష్మీపతి అంజి సపవట్ లచ్చలక్ష్మణ్ శంకర్ వెంకటేష్ మారు జంగమ్మ పంత్య పాల్గొన్నారు.



## భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ప్రారంభం

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 23:**
భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌ను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్య కుటుంబాల పిల్లలకు కూడా కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. భీష్మా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ అధినేత బి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, పిల్లల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, విశ్లేషణాత్మక దృక్పథం పెంపొందించేలా ఆధునిక విద్యను అందిస్తామని తెలిపారు. యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌తో పాటు మానవీ య విలువలు, భారతీయ సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.



కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు అశోక్, ఎస్పీ మనోహర్, సీఐలు కాశీరాం నాయక్, నాగమల్లు అంజన్న, ఏడుకొండలు, స్థానిక నాయకులు రవి కుమార్ గుప్తా, వినయ్ పటేల్ తదితరులు పాల్గొని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరుట్ల గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్

- **వన మహోత్సవంతో పచ్చదనం పెంపునకు ప్రతిఇంటి ముందు మొక్కలు నాటాలి**
- **గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ పాలకవర్గం పిలుపు**

**మంచాల వెలుతురు ఆగస్టు 25:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోవన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామసర్పం చ్ శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ పంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటే ష్ వార్డు సభ్యులు సిబ్బంది కార్యదర్శి పాల్గొని మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనంతో నింపడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ల క్ష్యంగా ఈకార్యక్రమాన్ని చేపడుతున్నాం అని అన్నారు పెద్దఎత్తున చెట్లు పెంచడంవల్ల పర్యావ రణ సమతుల్యతను కాపాడటంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు వర్ష పాతం మెరుగుపడేందుకు దోహదపడుతుందని అన్నారు ప్రతి కుటుంబం తమ ఇంటి ముందు కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని గ్రామ పాలకవర్గం విజ్ఞప్తి చేసింది మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచినప్పుడే కార్యక్రమం విజయ వంతమవుతుందని అన్నారు పచ్చని గ్రామం ఆరోగ్యకరమైన భవిష్యత్తు అనే లక్ష్యంతో గ్రామ ప్రజలందరూ మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని గ్రామ పంచాయతీ తరఫున పిలుపు నిచ్చారు ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన





**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 25 :**
జాతీయ అంతరిక్ష దినోత్సవం–2026 సందర్భంగా ఐఎఫ్‌హెచ్‌ఈ మండల పరిధిలోని దొంతాన్ పల్లి లోని ఇక్ఫాయ్ లో ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎఫ్ఎస్‌టీ), ఐసీఎఫ్ఏఐ టెక్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏకీషమ్ క్లబ్, ఈసీఈ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఎస్‌సీ–ఇస్రోకు చెందిన 'స్పేస్ ఆన్ వీల్స్' మొబైల్ ఎగ్జిబిషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు భారత అంతరిక్ష ప్రయాణం, ఉపగ్రహ సాంకేతికత, భూ పరిశీలన, అంతరిక్ష మిషన్లు, ప్రయోగ వాహనాలు తదితర అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. గగన్‌యాన్, మంగళయాన్ మిషన్ల నమూనాలు, ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్లు, వర్కింగ్ మోడల్స్, ఆడియో–విజువల్ ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ఎన్ఆర్ఎస్‌సీ–ఇస్రో హైదరాబాద్ హెడ్ ఆఫ్ స్టూడెంట్ అండ్ పబ్లిక్ అవుట్‌రీచ్ డా. ఆర్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్ష సాంకేతికత వ్యవసాయం, వాతావరణ అంచనాలు, విపత్తుల నిర్వహణ, సమాచార వ్యవస్థలు, భూ పరిశీలన వంటి అనేక రంగాల్లో కీలకంగా ఉపయోగపడుతోందన్నారు. విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానం, సాంకేతిక రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏర్పాటు చేసిన భారీ చంద్రుని ఉపరితల నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రుని అన్వేషణ, క్రేటర్ల గుర్తింపు, మ్యాపింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు నిపుణులు వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 200 మందికి పైగా పాఠశాల విద్యార్థులు పాల్గొని అంతరిక్ష ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. పాఠ్యపుస్తకాల్లో నేర్చుకున్న అంశాలను ప్రత్యక్ష సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించుకునే అవకాశం లభించిందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో ఐఎఫ్‌హె చ్ఈ వైస్ ఛాన్సలర్ డా. వినయ్ కుమార్, ఎఫ్ఎస్‌టీ డైరెక్టర్ డా. కె.ఎల్. నారాయణ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డా. ఆర్. శ్రీనివాస్‌ను సత్కరించి కార్యక్రమాన్ని ముగించారు.



## శంకరపల్లి మండలంలో ముమ్మరంగా అభివృద్ధి, పర్యావరణ కార్యక్రమాలు

- **మొక్కలు నాటిన ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్**
- **వనమాసంలో భాగంగా దొంతాన్ పల్లిలో మాస్ ప్లాంటేషన్.. దోబీపేటలో 'జలసిరి' పనుల ప్రారంభం**

**శంకరపల్లి, వెలుతురు ఆగస్టు 25 :**
శంకరపల్లి మండల పరిధిలో పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ఉద్దేశించిన కార్యక్రమాలు మంగళవారం ముమ్మరంగా సాగాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) వి. ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో మండలంలోని పలు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం, జలసిరి పనుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు.



### దొంతాన్ పల్లిలో మాస్ ప్లాంటేషన్

పర్యావరణ సమతుల్యతను కాపాడటమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'వనమాసం' కార్యక్రమంలో భాగంగా దంతాన్‌పల్లి గ్రామంలో భారీగా మొక్కలు నాటే (మాస్ ప్లాంటేషన్) కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

### దోబీపేటలో 'జలసిరి' పనుల ప్రారంభం

అనంతరం దోబీపేట్ గ్రామంలో 'జలసిరి' కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి నిల్వ) ప్లాంట్ నిర్మాణ పనులను ఎంపీడీవో ప్రారంభించారు. వర్షపు నీటిని వృధా చేయకుండా భూగర్భంలోకి మళ్లించడం ద్వారా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కట్టుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ జలసిరి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో దోబీపేట్ గ్రామ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రైతాంగం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రైతు ఉద్యమ నేత సారంపల్లి మల్లారెడ్డి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 25:**

రైతుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రైతు ఉద్యమ నేత సారంపల్లి మల్లారెడ్డి అని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉంచిన సారంపల్లి మల్లారెడ్డి పార్థివదేహాన్ని స్థానిక సిపిఎం నాయకులతో కలిసి సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి తన జీవితాంతం రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం, రైతుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడారని అన్నారు. రైతు సమస్యలపై కేవలం ఉద్యమాలు చేయడమే కాకుండా, వాటి పరిష్కారానికి ప్రభుత్వాలకు సైతం సలహాలు, సూచనలు అందించే స్థాయిలో ఆయనకు లోతైన అవగాహన ఉండేదని తెలిపారు. అంతర్జాతీయ పరిణామాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి, వాటి ప్రభావాలను భారత వ్యవసాయ రంగంతో అనుసంధానం చేస్తూ పార్టీ రైతు సంఘం శిక్షణా తరగతుల్లో కార్యకర్తలకు బోధించేవారని అన్నారు. వ్యవసాయ రంగంపై ఆయనకు ఉన్న విస్తృతమైన అవగాహన, అనుభవం అనేక తరాలకు మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీటి వనరుల వినియోగం, సాగునీటి ప్రాజెక్టులు, ప్రత్యామ్నాయ పంటలు, పంటలకు గిట్టుబాటు ధరలు, రైతుల ఆర్థిక సమస్యలు తదితర అంశాలపై సారంపల్లి మల్లారెడ్డికి అనర్గళమైన పట్టు ఉండేదని మేక అశోక్ రెడ్డి అన్నారు. రైతాంగ ప్రయోజనాలకు అనుగుణంగా నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, ప్రాంతానికనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం వంటి అంశాలపై ఆయన నిరంతరం చర్చిస్తూ, ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లేవారని తెలిపారు. రైతాంగ ఉద్యమాన్ని శాస్త్రీయ దృక్పథంతో ముందుకు తీసుకెళ్లడంలో సారంపల్లి మల్లారెడ్డి చేసిన కృషి మరువలేనిదని



అన్నారు. రైతు సంఘం ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతు ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన ఆలోచనలు, అనుభవాలు, పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మేక అశోక్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,నాయకులు వనం ఉపేందర్, రైతు సంఘం నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, అప్పం సురేందర్ పాల్గొన్నారు.

# రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం

- **జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 25:**

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఇటీవల జరిగిన ఢిల్లీ నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం పైలట్ గనులను విద్యార్థులపై ఉపయోగించినందుకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లేదా కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిత్షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ, రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వం ఇలాంటి ఘటనలకు పాల్పడితే రామన్నపేట యువజన కాంగ్రెస్ తరపున భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, రుద్రాల విక్కీ సాయి, సుర్వి



సతీష్, చిరబోయిన నవీన్, కామిటికారి సాయి వెంకట్, సుర్వి నవీన్, లెంకల ఉమేష్, వేణు, సుర్వి రాకేష్ పాల్గొన్నారు.

# గొర్ల నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందుచేత

- **దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 25:**

కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గొర్ల నాగరాజు క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్నంతో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న తనను పరామర్శించి మెడిసిన్ ఖర్చులకు ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, గాదే ఐలయ్య, లింగారెడ్డి, బొడ్డు శంకరయ్య, గాదె మల్లయ్య, శ్రీకాంత్ మధు పాల్గొన్నారు.



# వన మహోత్సవం మొక్కలు నాటడం

**గుండాల ఆగస్టు 25 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో మరిపడిగా, గంగాపురం గ్రామాల్లో మంగళవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా వన మహోత్సవ, మొక్కల ప్లాంటేషన్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు గూడెపు కుమార్, కాలి మంజుల ఆంజనేయులు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచులు, అధికారులు గ్రామస్తులకు సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచులు చంద్రగిరి వెంకన్న, సొప్పరి సోమయ్య, పంచాయతీ కార్యదర్శులు బుర్ర మధు, మహమ్మద్ నూర్, ఫీల్డ్ అసిస్టెంట్లు మహ్మద్ సోనీ, అల్వాల ఆంజనేయులు, ఉపాధి హామీ కూలీలు అనంతుల చంద్రశేఖర్, బోయిని బక్కయ్య, దుంపల రాములు, సురేష్ .శేఖర్.



ఆంజనేయులు. సోమయ్య, చంద్రయ్య, సోమనారాయణ, కొమురయ్యతో పాటు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డే విత్ లైబ్రరీ విజేతలకు నగదు పురస్కారం ప్రదానం

**మోత్కూర్, ఆగష్టు25,వెలుతురు :**

మోత్కూరు శాఖ గ్రంథాలయంలో వేసవి సెలవులు మే 11 నుండి జూన్ 11 వరకు నెల రోజులపాటు నిర్వహించిన 'డే విత్ లైబ్రరీ' కార్యక్రమంలో పాల్గొని, పుస్తక పఠనం చేసిన విద్యార్థులకు మంగళవారం నాడు గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్య గిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 2500/-నగదు, మేమెంటోను దాతలు అందజేశారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పాఠశాల విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలు కాకుండా, వేసవిలో తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాల బాట పట్టించేందుకు వినూత్నంగా చేపట్టిన 'డే విత్ లైబ్రరీ' కార్యక్రమం ధ్వారా పుస్తక పఠనం అలవాటు చేయించడం అభినందించదగ్గ విషయం అన్నారు.గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తకాలను చదవడం ద్వారా విషయ పరిజ్ఞానంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. .భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహణలో తన వంతు పాత్ర ఎప్పటికీ ఉంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న వారి తల్లిదండ్రులు పల్లెర్ల సరస్వతి రంగయ్యలా జ్ఞాపకార్థం నలుగురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.గ్రంథాలయానికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరి శ్రీనివాస్, పుట్ట దయాకర్, నాగలి సంధ్య సైదులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలను అందించారు. మహమ్మద్ అలీ తన తమ్ముడు జానీ జాపకార్థం మేమేంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కురిమిళ్ల ప్రమీల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, సీనియర్



పాత్రికేయులు ఎస్. ఎన్. చారి, గ్రంథాలయ వైస్ చైర్మన్ పోచం బిక్షపతి, డైరెక్టర్ చేకూరి బిక్షం, రేణిగుంట ప్రణతి, మహమ్మద్ రఫీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మర్రి ఆనందం, బయ్యని రాజు, ఉయ్యాలా అంజయ్య, లైబ్రరీ ఇంచార్జ్ చిలకమర్రి బాబు చారి, కొయ్యలకారి జహంగీర్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఎమ్మెల్యే వేముల వీరేశం చేతులు మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 25:**

జిఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్లుగా అర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని చెప్పారు. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. రామన్నపేట పట్టణంలో అర్హులకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పలివెల గ్రామస్తులు పెన్షన్ ఇవ్వాలని ఎంపీడీవో కు వినతి

**మునుగోడు వెలుతురు ఆగస్టు 25:**

మండల పరిధిలోని పలివెల గ్రామంలో వికలాంగుల , వృద్ధుల, వితంతుల,పెన్షన్ అర్హులైనోళ్ళకి ఇవ్వాలని ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. పలివెల గ్రామంలో కొంతమంది బ్రోకర్లు 30.000 నుండి40.000 రూపాయలు తీసుకొని అర్హతలేని వాళ్లకు డాక్టర్లతో సర్టిఫికెట్లు సృష్టించి అర్హులైనోలు గాకుట అనరులకు రావడం వలన చాలామంది ఇబ్బందుల పాలవుతున్నారు గతంలో 82 మంది పింఛన్లు వస్తున్నాయి ఇందులో నిజమైన అర్హత కలిగిన వాళ్లు 13 మంది మాత్రమే అర్హత కలిగిన వాళ్లు మిగతావాళ్లు దొంగ సర్టిఫికెట్లు పెట్టి మోసం చేసి పింఛన్లు పొందుతున్న వాళ్లు మళ్లీ 45 మంది దొంగ సర్టిఫికెట్లు పెట్టి పింఛన్ పొందాలని చూస్తున్నారు కావున ఎంపీడీవో వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానా ఖాళీగా కాకుండా వెంటనే వీరిపై చర్యలు తీసుకొని నిజమైన అర్హులకు పింఛన్ ఇవ్వాలని పలివెల వార్డు మెంబర్ ఆనగంటి కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ వరికుప్పల బోడయ్య ,పగిళ్ల గోపాల్, చెరుకుపల్లి గోపాల్ ,గుత్తి కుమార ,గోసు కొండ బజారు పాల్గొన్నారు.



# వృక్షో రక్షతి రక్షితః

**మోత్కూర్, ఆగష్టు 25,వెలుతురు :**

వృక్షాలను రక్షిస్తే అవి సమస్త జీవరాశులను రక్షిస్తాయని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను కచ్చితంగా నాటాలని పనకబండ సర్పంచ్ లోతుకుంట రేణుక అన్నారు. మంగళవారం నాడు పనకబండ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతూ అడవులను అధికంగా నరకడం వల్ల ప్రకృతి అసమతుల్యత ఏర్పడి ఇప్పటికే వర్షాలు సరిగా పడట్లేవని ఇప్పటికైనా మనం అధిక సంఖ్యలో



మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధారపు మల్లేష్, గ్రామ కార్యదర్శి కేతావతి అలివేలు,ఫీల్డ్ అసిస్టెంట్ రాంపాక రవి,కారుపోతుల మంజుల,బత్తిని పద్మ, మహేశ్వరం మంగమ్మ,సుధగాని శోభ,బత్తిని వెంకటయ్య, సుధగాని రఘు, లోతకుంట సరూప పాల్గొన్నారు.

## బాలసదన్, శిశుగృహాలను సందర్శించిన జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి హిమబిందు

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 25 :**


రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ యొక్క ఆగస్టు నెల కార్యకలాపాల షెడ్యూల్ ప్రకారం, నల్గొండ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి హిమబిందు గొల్ల మంగళవారం బాలసదన్, సందర్శించారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాల నిర్వహణ తీరును, అలాగే అక్కడ ఉన్నవారికి అందిస్తున్న ఆహారం, ఇతర సౌకర్యాల నాణ్యతను అలాగే, వారు నిర్వహించే రికార్డు లను ఆమె పరిశీలించారు. బాలసదనంలో పిల్లల చదువులు, అక్కడ ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే, అక్కడ పనిచేస్తున్న కి చట్టపరమైన గురించి అవగాహన కల్పించారు.



# పరామర్శ

**మోత్కూర్, ఆగష్టు 25, వెలుతురు :**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో కాశవాడలో ఇటీవల అకస్మికంగా మరణించిన షేక్ మధార్ కుటుంబాన్ని10వ వార్డ్ కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ పరామర్శించి ఆ కుటుంబానికి మునుముందు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అయిన చేస్తామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మధు యాదవ్ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో చేతరాశి వెంకన్న, వర్రె రాములు ,నల్ల మహేష్, జటంగి పరుశరాములు, అశోక్,, దాదే సాబ్, బడే సాబ్,పక్కిరు, మాజిద్ద పాల్గొన్నారు.



# జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా కొంపెల్లి గణేష్ నియామకం

**మోత్కూర్, ఆగష్టు 25,వెలుతురు :**




మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కొంపెల్లి గణేష్ భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు బొజ్జ పరశురాములు ఒక ప్రకటనలో తెలిపాడు.బీజేపీ నాయకత్వం అప్పగించిన బాధ్యతను గణేష్ సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీ సిద్ధాంతాలు, సామాజిక సమరసత, అంత్యోదయ భావనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పరశురాములు ఆకాంక్షించారు.ఎస్సీ వర్గాల హక్కులు, సంక్షేమం మరియు అభ్యున్నతికి కృషి చేస్తూనే, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంలో నూతన బాధ్యతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కొంపెల్లి గణేష్ ను బీజేపీ మోత్కూర్ మండల పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.

# గీత కార్మిక గుర్తింపు కార్డు పోయినది

**మోత్కూరు, ఆగష్టు 25, వెలుతురు :**

మోత్కూరు పట్టణానికి చెందిన బుర్ర కృష్ణ S/o పెద్ద అయిలయ్య చెందిన తన గీత కార్మిక గుర్తింపు కార్డు ఈ నెల 14న హైదరాబాద్ నుండి మోత్కూరు కు ఆర్టీసీ బస్సు లో వస్తుండగా 0810 513 0361107 ఈ కార్డు పోయిందని బాధితుడు కృష్ణ తెలిపారు. మంగళవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్డు లేకపోవడం వల్ల రానున్న గీత కార్మికు ఎన్నికలకు దూరం కావాల్సి వస్తుందన్నారు. ఈ గుర్తింపు కార్డు ఎవరికైనా దొరికితే తనకు 9704078 304 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వనం పెంచుదాం వాతావరణాన్ని కాపాడుదాం జనజీవనాన్ని రక్షిద్దాం



- **ఎండి హాఫీస్ ఖాన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, జీడిమెట్ల రవీందర్ పర్యావరణ వేత్త**

**మునుగోడు వెలుతురు ఆగస్టు 25:**

వనం పెంచుదాం వాతావరణాన్ని కాపాడుదాం జనజీవనాన్ని రక్షిద్దాం అని వన మహోత్సవం సందర్భంగా మునుగోడు అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవాలను మంగళవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎం డి హాఫీస్ ఖాన్ మునుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, పర్యావరణ వేత్త జీడిమెట్ల రవీందర్ లు ఈ సందర్భంగా మొక్కలు నాటి మానవాళి మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడారు నాటి మొక్కను సంరక్షణ చేసే బాధ్యతగా చూసుకోవాల్సి ఉందిగా ఆయన సూచన చేశారు. అదేవిధంగా కాలుష్య నివారణకు ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను ట్రీట్మెంట్ ప్లాంట్లకు పంపించాల్సి ఉందని అన్నారు. అదేవిధంగా మునుగోడు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ఆవరణంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ,సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్ ,ఎం పి ఓ కేదరీనాథ్, మునుగోడు ఫారెస్ట్ అధికారి ఎస్ సుచరిత, మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,మునుగోడు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గుంటూజు వెంకటాచారి, నాగరాజ్, మల్లేష్, శ్యామల, కాశి, కోణం రమేష్ పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం అలుపెరగని కృషి

- **సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల కు ధన్యవాదాలు**
- **జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కైరంకొండ వినోద్ కుమార్**

**యాదగిరిగుట్ట , ఆగస్టు 25 వెలుతురు**

దళిత వర్గాల అభ్యున్నతికి వారి సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ , జిల్లా విజిలేన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గా ఇటీవల ఎంపికైన యాదగిరి గుట్టకు చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు సామాజికవేత్త ప్రముఖ విద్యావేత్త కైరంకొండ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తనను ఈ పదవికి సభ్యునిగా ఎంపిక చేసేందుకు సహకరించిన. ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. దళిత సామాజిక వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సామా జిక న్యాయం, అభివృద్ధి కోసం కృషి చేస్తానని సంక్షేమానికి పాటుపడతానని ఆయన అన్నారు.

### ప్రజా సేవే లక్ష్యంగా

సామాజిక న్యాయమే సంకల్పంగా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సీనియర్ నాయకుడుగా, మాజీ ఎంపీటీసీగా , విద్యా వేత్తగా సామాజిక సేవకులుగా కైరం కొండ వినోద్ కుమార్ అనేక సేవలు అందించారని ఆయన ఈ పదవిలో మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా కైరం కొండ వినోద్ కుమార్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శాలువాలు పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు స్థానిక నాయకులు ఉన్నారు.



# నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

- పలు సామాజిక సేవా కార్యక్రమాలు

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 25:**

మన ప్రియతమ నాయకులు, గౌరవ కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం (26-08-2026) నగరంలో కేక్ కటింగ్, అన్నదానం, ప్రత్యేక పూజలు, వైద్య శిబిరం, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ తదితర పలు సామాజిక సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నారు.

**ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పాల్గొనే కార్యక్రమాల వివరాలు:**

**1. ఉదయం 7:30 గంటలకు మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కటింగ్.**

**2. ఉదయం 7:45 గంటలకు తీగలగుట్టపల్లిలోని రామాలయం, మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**3. ఉదయం 8:00 గంటలకు తీగలగుట్టపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్.**

**4. ఉదయం 8:30 గంటలకు టవర్ సర్కిల్ వద్ద కేక్ కటింగ్, అల్పాహార వితరణ.**

**5. ఉదయం 9:30 గంటలకు కార్ఖానగడ్డ వృద్ధాశ్రమంలో బ్రెడ్, ఫ్రూట్స్ వితరణ.**

**6. ఉదయం 10:00 గంటలకు బొమ్మకల్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్.**

**7. ఉదయం 10:30 గంటలకు తెలంగాణ చౌక్ వద్ద 39 కిలోల భారీ కేక్ కటింగ్**

**8. ఉదయం 11:30 గంటలకు కార్పొరేటర్లు తోట అనిల్, టింకు గారి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం.**

**9. ఉదయం 11:45 నిమిషాలకు బస్టాండ్ సమీపం లో దేవరకొండ అజయ్ గారి ఆధ్వర్యంలో అన్నదానం.**

**10. మధ్యాహ్నం 12:00 గంటలకు వికలాంగుల కాలనీలో పెన్నులు, పుస్తకాల పంపిణీ.**

**11. ఉదయం 12:15 నిమిషాలకు చింతకుంట శాస్త్రీనగర్ లో కేక్ కటింగ్ .**

**12. మధ్యాహ్నం 12:30 గంటలకు భగత్ నగర్‌లోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్.**

**కావున పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమాలకు హాజరై న్యూస్ కవరేజ్ అందించగలరని మనవి.**

## రంజోల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంజోల్ వార్డు నంబర్ 6లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం వన మహోత్సవం సందర్భంగా మెగా మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనస్, వైస్ చైర్మన్ శ్రీశా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, కాంగ్రెస్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు కే. నరేష్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, కౌన్సిలర్ జి. శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.పాఠశాల హెచ్‌ఎం నానుసింగ్ రాథోడ్ అతిథులను సన్మానించగా, శ్రీశైలం ఎస్ఏ అతిథులకు స్వాగతం పలికారు. మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను సలాహుద్దీన్ వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మున్సిపల్ అధికారులు, స్థానికులు చురుకుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఖాజా నిజాముద్దీన్ సమన్వయం చేశారు.






## కల్వల మోడల్ స్కూల్‌లో ఘనంగా 'వన మహోత్సవం'

- **మొక్కలు నాటిన ఏఎంసి చైర్మన్ గంటా సంజీవరెడ్డి.**

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 25:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్వల మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కల్వల గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ గంటా సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, భవిష్యత్ తరాల బాగు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి,వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు గ్రామ పంచాయతీ ప్రతినిధులు ఉప సర్పంచ్ పెదగాని రవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ మనోజ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమా,వార్డు సభ్యులు పిచ్చయ్య, యుగంధర్, పద్మ జయేందర్, రాంమోహన్ రెడ్డి, శ్రీదేవి శ్రీనివాస్పాఠశాల సిబ్బంది మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చందర్ రావు నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి నేతల సంఘీభావం

- **హైదరాబాదులో చేపట్టిన నిరాహార దీక్ష కు తరలి వెళ్లి, దీక్షలో పాల్గొన్న బిజెపి నేతలు, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 25:**

ఫీజుల బకాయి, బిజెపి లడాయి కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణులు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయిని మల్లేశం నేతృత్వంలో మంగళవారం రోజున జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు రాష్ట్ర అధ్యక్షులను కలిశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేపట్టిన నిరాహార దీక్షకు జిల్లా తరపున ఘనంగా సంఘీభావం ప్రకటిస్తూ, ఆయనను నేరుగా కలిసి తమ మద్దతును తెలియజేసి నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విషయంలో మొండివైఖరి వీడి, తక్షణం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ను ఆగం చేసి చెలగాటమాడుతామంటే బిజెపి చూస్తూ ఊరుకోదని , విద్యార్థులకు అండగా నిలిచి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నేతృత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రావును కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తో పాటుగా పాటు , మాజీ అధ్యక్షులు గంగాడి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,గుర్రాల వెంకట్ రెడ్డి పుప్పాల రఘు , బారి జితేందర్, నరసింహ రాజు, గుంజెటి శివ,విమల్ జి. రమేష్ రాహుల్ ,పి. రమేష్ ,గుర్రం వెంకటేష్, మనోహర్, ఆడిచెర్ల రాజు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగా నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , కిసాన్ మోర్చా అధ్యక్షుడు మోతే గంగారెడ్డి, మండల అధ్యక్షులు నికేష్ రవీందర్, పరశురామ్ నరేష్ తిరుపతి రాజు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లు ఉన్నారు.



## రేండ్ల శంకర్ పుట్టినరోజు సందర్భంగా 100 మందికి అన్నదానం

**నార్కట్ పల్లి వెలుతురు ఆగస్టు 25:**

బీబీ నగర్ వాస్తవ్యులు.76 సంచార జాతుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర కోశాధికారి రేండ్ల శంకర్ పుట్టినరోజు సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 629వ రోజు 100 మంది నిరుపేదలు, నిస్సహాయులు, బాటసారులకు అన్నదానం నిర్వహించారు. మనం స్వచ్ఛంద సంస్థలో రేండ్ల శంకర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం ఇది రెండోసారి. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు మాట్లాడుతూ.. రేండ్ల శంకర్ ఒక వ్యక్తిగా కాకుండా ఒక శక్తిగా మారి, నిరంతరం నిరుపేద కుటుంబాలకు తన సంస్థ ద్వారా అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తూ, వివిధ వస్తువులను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ధర్మాన్ని బోధిస్తూ, సేవా కార్యక్రమాలకు ముందుండే ఇలాంటి గొప్ప వ్యక్తి పుట్టినరోజును తమ సంస్థలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమాచారి, గుంటూరి ఈశ్వర్ రావు, దైద అరుణ్, పాల శివ తదితరులు పాల్గొన్నారు.



## సారంపల్లి మల్లారెడ్డి భౌతిక దేహానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నివాళి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

సారంపల్లి మల్లారెడ్డి భౌతిక దేహానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాళులర్పించారు. మల్లారెడ్డి భౌతిక దేహాన్ని సందర్శించిన ఆయన పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మహేష్ కుమార్ గౌడ్.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మల్లారెడ్డి సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



## పవర్ బ్యాంక్ పేలి బాలుడికి తీవ్ర గాయాలు

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం కొత్తూరు(డి) గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పాఠశాల కు వెళ్లే మార్గంలో చెత్తకుప్పలో దొరికిన పవర్ బ్యాంక్‌ను నాలుగో తరగతి విద్యార్థి రాకేష్ జేబులో పెట్టుకున్నాడు. పాఠశాలలో తరగతి గదిలో కూర్చున్న కొద్దిసేపటికే పవర్ బ్యాంక్ భారీ శబ్దంతో పేలింది. ఈ ఘటనలో రాకేష్ పొట్ట, తొడ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. ఉపాధ్యాయులు వెంటనే జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.



## చెట్లను పెంచుదాం పచ్చదనం పొందుదాం

- **మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**

**నూతనకల్ ఆగస్టు 25 (వెలుతురు )**

పర్యావరణాన్ని పరిరక్షించి పచ్చదనం పెంపొందించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు, మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొని మాట్లాడారు, పర్యావరణాన్ని కాపాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంతో వన మహోత్సవం నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు, ఈ వన మహోత్స వంలో నాటిన ప్రతి మొక్కను సౌరక్షించి మహావృక్షంగా ఎదిగేలా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు,చెట్లు మానవ మనుగడకు జీవనాధారం అని అన్నారు చెట్లను మనం సంరక్షితే అవి మనలను రక్షిస్తాయని ఎంపీడీవో సునీత అన్నారు. ఈ సందర్భంగా మొక్కలను నాటు కార్యక్రమాన్ని పరిశీలించడానికి మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి పాల్గొని పరిశీలించారు ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ జయసుధ సుధాకర్ రెడ్డి ఎంపీడీవో సునీత సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తో పాటు మండల వ్యాప్తంగా సర్పంచులు,ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, కార్యదర్శులు మహిళలు పాల్గొన్నారు.




## రవీందర్ పర్యావరణ ఉద్యమ స్ఫూర్తితో పుట్టినరోజున మొక్క నాటిన కోణం దేవాన్ష్

**మునుగోడు వెలుతురు ఆగస్టు 25:**

పర్యావరణ ఉద్యమ నాయకులు ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ ఉద్యమ స్ఫూర్తితో పుట్టినరోజు సందర్భంగా మొక్క నాటిన కోణం దేవాన్ష్ చిన్ననాటి నుండే పర్యావరణంపై మక్కువ పెంచుకోవడానికి గల కారణం రవీందర్ చేసే పర్యావరణ ఉద్యమ స్ఫూర్తి నాకు దేవాన్ష్ పేర్కొన్నారు.





## ప్రాణవాయువు కోసం మొక్కలు నాటడం తప్పనిసరి

- **జడ్పిహెచ్ఎస్ రంజోల్ లో కౌన్సిలర్ జనాభాయి ఆధ్వర్యంలో వనమహోత్సవం...**
- **కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా హాజరైనా చైర్మన్ యునుస్, కమిషనర్ ప్రభాకర్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ ఎం.డి. యూనుస్ పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి కనీసం మూడు మొక్కలు నాటాలని సూచించారు. చెట్లు, అడవులు ఎంత అధికంగా ఉంటే అంతగా వర్షాలు కురిసి వాతావరణ సమతుల్యత మెరుగుపడుతుందని అన్నారు.మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని రంజోల్‌లో భాగమైన 6వ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక కౌన్సిలర్ జనాభాయి ప్రతినిధి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ జనాభాయి–నరేష్ గౌడ్ ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్మన్ ఎం.డి. యూనుస్, కమిషనర్ జి. ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రతినిధి నరేష్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల, విద్యాభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన సహకారం అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆక్సిజన్ అవసరమైనందున పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, కౌన్సిలర్లు గంకటి శ్రీధర్ రెడ్డి, మొహమ్మద్ జమిల్, అప్పం శ్రవణ్ కుమార్, మొహమ్మద్ నిజం, మాజీ వైస్ చైర్మన్ ఖాజా మియా, ప్రతినిధి అక్రం, పాఠశాల హెచ్ఎం నాను సింగ్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంధ్యారాణి, పట్టణ ప్రణాళిక అధికారి రాజ్‌కుమార్, మెప్మా అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వగ్రామంపై ప్రేమతో సేవలు.. పీపీ సుభాష్ రాథోడ్

- **ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి ఆర్థిక సహకారం...**
- **గ్రామ అభివృద్ధికి అండగా ఉంటానని హామీ**

**జహీరాబాద్ వెలుతురు, ఆగస్టు 25:**

సేవా కార్యక్రమాలతో సొంత గ్రామానికి అండగా నిలుస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) సుభాష్ రాథోడ్. స్వగ్రామంపై ఉన్న మమకారంతో గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు.కోహీర్ మండలంలోని తన సొంత గ్రామమైన గొట్టిగార్‌పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు పీపీ సుభాష్ రాథోడ్ ఆపన్నహస్తం అందించారు. విగ్రహ నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, ఇసుక, ఇటుకలు తదితర నిర్మాణ సామగ్రిని తన సొంత నిధులతో సమకూర్చారు. అంతేకాకుండా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తయ్యే వరకు నిర్మాణానికి సంబంధించిన ఖర్చులను కూడా తానే భరిస్తానని ప్రకటించారు.గ్రామంలో జరిగే సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిత్యం సహకరిస్తూ గ్రామస్తులకు అండగా నిలుస్తున్న ఆయన.. ఆపదలో ఉన్నవారికి తనవంతు సహాయం అందిస్తూ సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ తన సహకారం అందిస్తానని సుభాష్ రాథోడ్ హామీ ఇచ్చారు.సొంత ఊరికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని, గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సుభాష్ రాథోడ్ అందిస్తున్న సేవలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



## బిజెపి లీగల్ కన్వీనర్ గా బసవరాజ్

**వెలుతురు సంగారెడ్డి ఆగస్టు 25:**

బిజెపి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ గా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన. సీనియర్ న్యాయవాది బసవరాజ్ ను జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నియమిం చారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు సూచనల మేరకు వివిధ విభాగాలకు కన్వీనర్లను నియమించారు. దీనిలో అతి ముఖ్యమైన లీగల్ సెల్ విభాగానికి సీనియర్ న్యాయవాది బసవరాజును ఎంపిక చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ, బిజెపి బలోపేతం చేయడానికి పాటుపడుతున్నందు. వల్లనే తనకు ఈ అవకాశం దక్కిందని ఈ సందర్భంగా బసవరాజు పేర్కొన్నారు. తనను ఎంపిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం మరింతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## 64 సమస్యలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే
# హామీలతో కాలయాపన ఇక చెల్లదు!

- **న్యాయబద్ధమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగ సంఘాల హెచ్చరిక**

**మేడ్చల్ వెలుతురు ఆగస్టు 25:**
ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) ఆధ్వర్యంలో మంగళవారం IDOC, అంతాయిపల్లిలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, దశలవారీ ఉద్యమ కార్యాచరణను ఖరారు చేశారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో 20వ పీఆర్సీ నివేదికను 30-09-2026లోగా సాధించి అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయడం, ఈహెచ్ఎస్ పథకాన్ని సమర్థవంతంగా మరియు పూర్తిస్థాయిలో అమలు చేయడం, పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేసేందుకు ప్రతి నెల రూ.2,000 కోట్ల నిధులను విడుదల చేయడం, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (OPS) పునరుద్ధరించడం ముఖ్యమైనవిగా ఉన్నాయి.అదేవిధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న 64 దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని ఇకపై సహించబోమని నాయకులు స్పష్టం చేశారు.దశలవారీ ఉద్యమంలో భాగంగా 27-08-2026 గురువారం IDOC, మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యాలయాల సముదాయంలో నల్లబ్యాడ్జీలు ధరించి మహాధర్నా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం ఈ మహాధర్నాను శాంతియుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.27వ తేదీ మహాధర్నా అనంతరం కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఉద్యోగుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉందని నాయకులు తెలిపారు. తదుపరి దశలో 10-09-2026న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని చేపట్టే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ నేపథ్యంలో మహాధర్నాకు అనుమతి కోరుతూ టీజీఈజేఏసీ నాయకులు అదనపు కలెక్టర్ శ్రీ ఫైజాన్ అహ్మద్, IASను కలిసి వినతిపత్రం సమర్పించారు. అలాగే శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సీఐను కలిసి 27-08-2026న శాంతియుతంగా మహాధర్నా నిర్వహించేందుకు



అనుమతి ఇవ్వాలని కోరారు."ఇక హామీలు, కాలయాపన వద్దు – ఉద్యోగుల సమస్యలకు తక్షణ పరిష్కారం కావాలి. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు" అని టీజీఈజేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టీజీఈజేఏసీ ప్రధాన కార్యదర్శి వినోద్, టీజీఓఎస్ అధ్యక్షుడు వినోద్, టీజీఈజేఏసీ అదనపు ప్రధాన కార్యదర్శి, పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు వై. రమేశ్వర్ గౌడ్, టీజీఈజేఏసీ కో-చైర్మన్, ఎస్టీయూ అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, టీజీఈజేఏసీ కో-చైర్మన్, యూటీఎఫ్ అధ్యక్షుడు జయసింహారెడ్డి, టీజీఈజేఏసీ కో-చైర్మన్, జీహెచ్ఎం అధ్యక్షుడు రామ్ రెడ్డి, టీజీఈజేఏసీ వైస్ చైర్మన్, పీఆర్టీయూటీఎస్ ప్రధాన కార్యదర్శి చి. ఆనంద్ రెడ్డి, వైస్ చైర్మన్, ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి విఠల్, వైస్ చైర్మన్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మదన్ రెడ్డి, వైస్ చైర్మన్, టీయూటీఎఫ్ అధ్యక్షుడు రాజు, టీజీఓఎస్ కార్యదర్శి కురు మూర్తి, టీఎన్జీఓఎస్ కార్యదర్శి బి. భరత్ కుమార్, ఉపాధ్యక్షురాలు రాజ ని, సంయుక్త కార్యదర్శి అశ్విని, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుధీర్ కుమార్, ప్రచార కార్యదర్శి కొండల్ రావు, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ ఫోరం అధ్యక్షుడు అంజయ్య, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తీక్, కోశాధికారి ఉమ, ఆర్గనైజేషన్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, మల్కాజిగిరి అధ్యక్షురాలు అరుణ, మల్కాజిగిరి యూనిట్ కార్యదర్శి సుధర్శన్, ప్రియాంక, వినోద్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఫోరం అధ్యక్షుడు యాదగిరి, రవి ప్రకాశ్ గౌడ్, యానిమల్ హస్బెండ్రీ అధ్యక్షురాలు/కార్యదర్శి విలాసిని, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మాణిక్యం, నర్సింహ, ఫార్మసీ జి. నరసింహులు పాల్గొన్నారు.



## ఆగస్టు 27 న ఉద్యోగ – పెన్షనర్ల చలో ఇందిరాపార్క్ మహాధర్నా

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**
మన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం TGE-JAC ఆధ్వర్యంలో ఆగస్టు 27న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహించబడుతుంది.హైదరాబాద్ జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు అందర్నీ కలిసి మరో ఉద్యమానికి రావాలని చెప్పి పిలుపునిచ్చిన. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్. మంగళవారం రోజున మీద డిపార్ట్మెంట్లో ఐటిఐ మల్లెపల్లి క్యాంపస్. ఐ ఎన్ పి ఆర్ డిపార్ట్మెంట్. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్. ఆర్ అండ్ బి. ఆర్టిఏ ఖైరతాబాద్. వాటర్ వర్క్స్ చలో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ కార్యక్రమంలో భాగంగా ప్రచార కార్యక్రమం

**మన ప్రధాన డిమాండ్లు:**

- **2వ PRCను వెంటనే అమలు చేయాలి.**
- **పెండింగ్‌లో ఉన్న 6 DA వెంటనే విడుదల చేయాలి.**
- **CPS రద్దు చేసి OPSను పునరుద్ధరించాలి.**
- **నూతన EHSను సమర్ధవంతంగా అమలు చేయాలి.**

TGEJAC ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో సీటీ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు. ఎంప్లాయ్మెంట్ డిపార్ట్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు పి.



శ్రీనివాస్. భీమ్ సింగ్. పేరయ్య యాదవ్. గోపాల్ కృష్ణ. మహమ్మద్ అబ్దుల్ ఖాదర్. నిరంజన్ రెడ్డి. గౌతమ్. వెంకటరమణ. రవీందర్ కుమార్. తదితరులు పాల్గొన్నారు. అలాగే సంఘాల రాష్ట్ర నాయకులు హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాలో పాల్గొని మన ఐక్యత ను చాటాలని విజ్ఞప్తి. ఐక్యంగా నిలబడదాం... ఈ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం... మన హక్కులు మనమే సాధించుకుందాం.

## వేదిక్ సైన్స్‌పై సుఖేష్ శర్మ పరిశోధనలకు యోగి ఆదిత్యనాథ్ ప్రశంసలు

- **వేద రహస్యాలను ఆధునిక సమాజానికి అందించేలా ఐదు విభాగాల్లో పుస్తకాల రచన**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**
భారతీయ వేద విజ్ఞానం, యజుర్వేదం, ఆగమశాస్త్రాలపై విశేష పరిశోధనలు చేస్తున్న బ్రహ్మశ్రీ ఈశ్వరగారి సుఖేష్ శర్మ రచించిన 'వేదిక్ సైన్స్' ఐదు విభాగాల పుస్తకాలను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుఖేష్ శర్మతో సుమారు 20 నిమిషాల పాటు వేద విజ్ఞానం, యజ్ఞ యాగాది క్రతువులు, వేదాలలో నిక్షిప్తమైన శాస్త్రీయ అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం తరఫున నిర్వహించిన పలు యజ్ఞ యాగాది క్రతువులకు సుఖేష్ శర్మ ఆధ్వర్యం వహించినట్లు తెలిపారు. వేదాలలో నిక్షిప్తమై ఉన్న అనేక ప్రాచీన జ్ఞాన, శాస్త్రీయ రహస్యాలను ప్రస్తుత సమాజానికి అర్థమయ్యే విధంగా అందించాలనే ఉద్దేశంతో ఆయన 'వేదిక్ సైన్స్'ను ఐదు విభాగాలుగా రచించినట్లు పేర్కొన్నారు. పుస్తకాలతో పాటు వాటికి సంబంధించిన పరిశోధనా నివేదికలను కూడా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పరిశీలించినట్లు సుఖేష్ శర్మ తెలిపారు. పరిశోధన అంశాలపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, మరింత లోతైన పరిశోధనలు కొనసాగించేందుకు బనారస్ విశ్వవిద్యాలయంలో సంబంధిత అధికారులతో సమన్వ యం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు. భారతీయ ప్రాచీన వేద విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ దృక్పథంతో పరిశోధించి ప్రపంచానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చర్చ జరిగినట్లు తెలిపారు. వేదాలు కేవలం ఆధ్యాత్మిక గ్రంథాలు మాత్రమే కాకుండా, వాటిలో అనేక శాస్త్రీయ అంశాలు, జ్ఞాన సంపద నిక్షిప్తమై ఉన్నాయని సుఖేష్ శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ



పీఠ అధ్యక్షులు శ్రీ బైలూరు యోగేష్ ప్రభు, తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ శంకర్ స్వామీజీ అందించిన సహకారాన్ని సుఖేష్ శర్మ ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. వారి ప్రోత్సాహం, సహకారం లేకుండా తాను ఈ స్థాయిలో పరిశోధనలు కొనసాగించలేకపోయేవాడినని ఆయన పేర్కొన్నారు. వేద విజ్ఞానంపై మరిన్ని పరిశోధనలు కొనసాగిస్తూ, భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే తన లక్ష్యమని సుఖేష్ శర్మ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



- **పేద విద్యార్థులకు అండగా నిలవాలి : మండల విద్యాధికారి రవిందర్ రాజు**

**కూకట్ పల్లి వెలుతురు ఆగస్టు 25:**

యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో సుమారు 400 విద్యార్థుల కు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవీందర్ రాజా మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల విద్యార్థులకు చేయుతనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థల అందించే సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితంగా వేడుకలు జరగాలి
# గణేష్ ఉత్సవాలతోనే ప్రారంభమవ్వాలన్న హైడ్రా కమిషనర్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**
వేడుక ఏదైనా పర్యావరణ హితంగా ఉండాలి. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా మారాలి. గణేష్ ఉత్సవాలతోనే ఇది ప్రారంభం కావాలి.. స్వాతంత్ర సంగ్రామానికే గణేష్ ఉత్సవం ఊతమిచ్చింది. ఇప్పుడు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడాలి. నగరంలో చెరువులన్నీ కాలుష్య రహితంగా మారాలి. ఆక్రమణలను తొలగించి చెరువులను హైడ్రా విస్తరిస్తోంది. మురికి కూపాలుగా ఉన్న చెరువులలో పూడికను మొత్తం తొలగించి మంచి నీటి సరస్సులుగా మార్చేందుకు హైడ్రా గట్టి ప్రయత్నం చేస్తోంది. మురుగు నీరు కలవకుండా ప్రతి చెరువు వద్ద ఎస్‌టీపీ(సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లను కూడా ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో చెరువులు కాలుష్యం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. గణేష్ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకునే ప్రతి చెరువు వద్ద బేబీ పాండ్‌లను నిర్మిస్తున్నాం. ఇలాంటి తరుణంలో నగర ప్రజలు కూడా పర్యావరణ హితమైన గణేష్ విగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వాలి`` అని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా ఇప్పటికే చాలా మార్పు వచ్చి ఇళ్లల్లో పెట్టే చిన్న విగ్రహాలను మట్టితో రూపొందిస్తున్నారు. ఉత్సవ ఊరేగింపునకు అనుగుణంగా పెద్ద విగ్రహాలు కూడా మట్టితో తయారయ్యేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సాంకేతికను అంది పుచ్చుకోవాలని.. ఆ దిశగా నిపుణులు ఆలోచించాలని కోరారు. ఈ విషయంలో స్వచ్ఛంద సంస్థలతో కలసి పని చేసేందుకు హైడ్రా సిద్ధంగా ఉందన్నారు. పర్యావరణ హితమైన నగర నిర్మాణంలో ప్రభుత్వం చూపుతున్న చొరవే హైడ్రా ఏర్పాటని.. ఆ క్రమంలోనే మట్టి విగ్రహాలపై కూడా అందరూ దృష్టి సారించాలని నగరంలోని పలు స్వచ్ఛంద సంస్థలు హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారిని కలిసి విజ్ఞప్తి చేశాయి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కలిగే నష్టాలను.. మట్టి విగ్రహాలతో కలిగే లాభాలను వివరిస్తూ రూపొందించిన పోస్టర్‌ను హైడ్రా కమిషనర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఒక్క రూపాయికే మట్టి విగ్రహాలను అందిస్తున్నామని ఈ



సందర్భంగా లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధి శివ నేత తెలిపారు. హైడ్రా అభివృద్ధి చేస్తున్న చెరువులు ఎంతో పర్యావరణ హితంగా మారుతున్నాయని.. వాటికి మన ఉత్సవాలు కూడా తోడవ్వాలని.. అందరూ మట్టి విగ్రహాలకు జై కొట్టాలని సురక్ష సేవా సంఘం ప్రతినిధి గోపి శంకర్ మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విజయభాస్కర్, విష్ణు, లలిత్ కుమార్ నేత, శ్రీనివాస్, అశోక్, సుధీర్,ప్రవీణ్ మొదలగువారు అభిప్రాయపడ్డారు...

# బీపీ మండల్ సిఫారసులన్నింటినీ అమలు చేసినప్పుడే బీసీలకు న్యాయం

- **బీపీ మండల్ 108వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**



బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతి కోసం బీపీ మండల్ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.బీపీ మండల్ 108వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, దేశంలో బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం బీపీ మండల్ చేసిన పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మార్గం సుగమం చేసిన ఘనత బీపీ మండల్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.మండల్ కమిషన్ సిఫారసుల్లో కొన్ని మాత్రమే అమలు చేసి మిగిలిన సిఫారసులను నిర్లక్ష్యం చేయడం వల్ల బీసీలకు సంపూర్ణ సామాజిక న్యాయం జరగడం లేదన్నారు.బీపీ మండల్ కమిషన్ సిఫారసులన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని,బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు కేవలం రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా, ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే బీపీ మండల్ ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. బీపీ మండల్ ఆశయాల సాధన కోసం బీసీ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తుందని, దేశవ్యాప్తంగా బీసీల హక్కుల కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు.

## బిపి మండల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **బి.ఆర్.ఎస్.ఎస్ . రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ .**



**మోత్కూరు, ఆగస్టు 25, వెలుతురు :**

బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ ( బిపి మండల్ ) ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం బిపి మండల్ 18వ జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్ ) మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో 1979 లో బిపి మండల్ బీసీ కమీషన్ గా కొనసాగిన సమయంలో ఆయన చేసిన సిఫార్సులను నేటి పాలక ప్రభుత్వాలు అమలు చేస్తే ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో కూడా రిజర్వేషన్లు పొందగలరని,రాజ్యాధికారంలో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం సీట్ల పెంపు జరిగేవని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు మండల,పట్టణ అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్,నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు నల్ల సతీష్,వాడపల్లి నరేష్ తొంట ఉప్పలయ్య,బోడ భాస్కర్, బుంగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## హక్కుల సాధనకు అందరం ఒక్కటై కదులుదాం -
# జేఏసీ మహాధర్నాను విజయవంతం చేద్దాం

- **టీపీటీఫ్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు.**
- **టి పి టి ఎఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ.**
- **పెండింగ్లో ఉన్న పి ఆర్ సి ని, 6 డి ఏ లను వెంటనే ప్రకటించాలి.**
- **కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ ను పున రుద్ధరించాలి.**
- **పెండింగ్ బకాయిలు అందక ఇబ్బందులు పడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు.**
- **చికిత్సకు ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరించేలాగా ఆరోగ్య పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి.**

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 25:** తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యో గులు, పెన్షనర్ల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 27, 2026న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహించనున్న జేఏసీ మహాధర్నాలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పె న్షనర్లు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కేసముద్రం ప్రాథమిక పాఠశాల లో మహా ధర్నా కరపత్రాన్ని టిపిటిఎఫ్ కేసము ద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ మన సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోతున్నాయని, హామీ లు ఇచ్చినా అమలు కావడం లేదని హక్కులు సాధించుకోవాలంటే మన ఐక్యతను, మన బలాన్ని ప్రభుత్వానికి తెలియజేయాల్సిన సమ యం వచ్చిందని,మన హక్కుల కోసం ఇంకెవరో పోరాడతారని ఎదురు చూడరాదని, మన భవిష్యత్తు, మన కుటుంబాల భద్రత కోసం మనమే ముందుకు రావాలని, మనం మౌనంగా ఉంటే రేపు మన సమస్యలు మరింత పెరుగు తాయని హితబోధ చేశారు.మనం వేలాదిగా ఒక్కటై నిలబడితే ప్రభుత్వం తప్పకుండా స్పందించాల్సిందేనని,హక్కులు అడిగితే రావని, సాధించుకుంటే మాత్రమే వస్తాయని ఆయన



వివరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొండివై ఖరిని వీడి ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయ మైన కోరికలు తీర్చాలని, వేతన సవరణను మరింత ఆలస్యం చేయకుండా అమలు చేయాల ని, పెండింగ్‌లో ఉన్న 6 డీఏలు ,డీఆర్‌లు విడు దల చేయాలని,చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్ బకాయిలను వెంటనే చెల్లిం చాలని, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ ను రద్దు చేసి ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని, ప్రతి నెల రూ.2000 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపులను నిరంతరంగా కొనసా గిం చాలని,ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఖర్చు ఎంతైనా ఎలాంటి షర తులు లేకుండా భరించేలాగా ఈహెచ్ఎస్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల శాఖ కార్యదర్శులు వీ సం నర్సయ్య, అప్పల నాగరాజులు పాల్గొన్నారు.

# చెట్లను పెంచుదాం- పర్యావరణాన్ని కాపాడుదాం

- **పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..**
- **ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్**

**కేసముద్రం,వెలుతురు ఆగస్టు 25:**

చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడు దామని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ దారావత్ యమున సుమన్ నాయక్ అన్నారు. మంగళవారం నాడు దేశముదురు మండలం లోని నారాయణపురం గ్రామంలో వన మహో త్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్ తో కలిసి ఎంపీడీవో క్రాంతి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, మానవాళికి తీర్చడానికి అతి ముఖ్యమైన వాయువు ఆక్సిజన్ కావాలంటే చెట్లను విరివిగా దాటాలని ప్రస్తుత ఎల్నినో ప్రభావం చేత వర్షాలు కురవడం లేదని వృక్షాల ను పెంచడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు పడతాయని రానున్న తరాలకు ఆస్తులతో పాటు అడవులను వృక్షజాతిని అందించాలన్నారు. ప్రతి గ్రామంలో సెప్టెంబర్ మాసం నాటికి 3800 మొక్కలు నాటి వాటి పరిరక్షణకు అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, సర్పంచ్ దారావత్ యమునా సుమన్ నాయక్, ఏపీవో యాకాంబరం, మాజీ సర్పంచ్ ఉకంటి సారంగ రెడ్డి, ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు,వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, పోగులకొండ అశోక్, పంచాయతీ కార్యదర్శి మంద చంద్రయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయు



లు నరేందర్, వివో అధ్యక్షురాలు కొయగూరి అనిత, అంగన్వాడి టీచర్స్ ఎడవెల్లి జ్యోతి, గుగులోత్ సునీత, గ్రామస్తులు ఎడవెల్లి వెంకట్ రెడ్డి, అన్నారపు యాదగిరి, రూపిరెడ్డి అశోక్ రెడ్డి, సుంకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుగులోత్ కిషన్, పోలేపాక మల్లయ్య,సొంటి రెడ్డి పద్మ,ముచ్చసు లోచన సుంకిరెడ్డి సుజాత,బొబ్బాల స్వప్న, పోలేపాక ఈశ్వరి, జిపి సిబ్బంది పందుల మధు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్క నాటి వన మహోత్సవం ప్రారంభించిన చైర్‌పర్సన్ సునీత వెంకన్న

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 25 :**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న పాల్గొని మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ వన మహోత్సవం సందర్భంగా పచ్చదనం పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు మొక్కను నాటడం మాత్రమే కాదు అది పెరిగే వరకు సంరక్షించడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ టీ. శ్రీనివాస రావు,వార్డ్ కౌన్సిలర్స్ తరాల వీరేష్ యాదవ్, పాయిరాల శరత్ యాదవ్,రావుల వినయ్ దూడపాక కృష్ణ, బానోత్ అరుణ కుమారి,మేకల



శారదా అధికారులు, మున్సిపాలిటీ సిబ్బందులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# నూతన రైతులకు మల్బరి సాగు లాభదాయకం

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 25 :**

(నా పట్టు – నా అభిమానం 2.0)నూతన రైతులకు మల్బరీ సాగు లాభదాయకం పంట మార్పిడితో ప్రతీ గ్రామంలో 50 ఎకరాలలో అధిక ఆదాయాన్నిచ్చే మల్బరీ సాగు చేయాలి. ఈనెల 25న కేససముద్రం, దన్న సరి మల్బరీ సాగు కేంద్ర సిల్క్ బోర్డు 75 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంలో మల్బరీ సాగు విస్తీర్ణంను పెంచే క్రమంలో నా పట్టు – నా అభిమానం కార్యక్రమాన్ని జి .అనసూయ, జాయింట్ డైరెక్టర్, సెరికల్చర్ శాఖ వారి అధ్యక్షతన కేససముద్రం,దన్నసరి గ్రామాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రస్తుతం మల్బరీ సాగు చేస్తున్న రైతులను కేసముద్రం మండలం నుండి పిలిపించి వారికి కేంద్ర సిల్క్ బోర్డు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మైసూర్ శాస్త్రవేత్తలు జె. శ్రీకాంత్ నాయక్, ప్రస్తుత మల్బరీ రైతులు సాగులో ఎదుర్కొం టున్న సమస్యలు తెలుసుకొని వాటిని సదరు శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతాంగం పంట మార్పిడి ద్వారా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేపట్టి ఎకరానికి 2 లక్షల ఆదాయం పొందాలని తెలిపారు.ఈ పంట ఆదాయం సాఫ్ట్వేర్ ఇంజనీర్ జీతం తో సమానం అని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో సామూహికంగా మల్బరీ సాగు చేపట్టాలని దీనికి కోతులు, కుక్కలు, దొంగల బెడద లేదని, ఎక్కువ స్థాయిలో ఎరువులు అవసరం లేదని, పురుగు మందులు అసలు అవసరం లేదని తెలుపుతూ ఈ సాగు వైపు మొగ్గుచూపాలని తెలిపారు.కేంద్ర పట్టు బోర్డు ఆధ్వర్యయంలో నిర్వహస్తున్న "మేరా రేషమ్ మేరా అభిమాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో నిర్వహిం చిన కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా రైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హజరైన కేంద్ర పట్టు బోర్డు శాస్త్ర వేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. పట్టు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు పట్టు రైతులకు ఆదాయాన్ని పెంచేందుకు



శాస్త్రీయ సాగు పద్దతులను పాటించాలని అధికారులు, శాస్త్ర వేత్తలు సూచించారు, ఆధునిక సాంకేతికతను వినియోగించుకో వడంతో పాటు నాణ్యమైన మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకములో తగిన జాగ్రత్తలు తీసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. వరి, మొక్కజొన్న, ప్రత్తి, మిరప సాగు విస్తీర్ణం తగ్గించి ఈ మల్బరీ పంటని సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలిపినారు. ఈ పంట సాగు వలన పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాదిని కల్పించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కనుక రైతాంగం ఆలోచించి పంట మార్పిడి ద్వారా మల్బరీ సాగు చేయాలని సూచించరు.

## కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామాచారి

**రామన్నపేట వెలుతురు ఆగస్టు 25:**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ ఎలక్షన్స్ లో భాగంగా రామన్నపేట సర్కిల్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ.రా మాచారి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక సీఐ యం. రవి ఎన్నికల అధికారిగా వ్యవహ రించగ రామన్నపేట సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల కానిస్టేబుల్స్ ఈ ఎన్నికల్లో పోటీల్లో నిలిచిన ఐదుగురు సభ్యులలో రామచారిని క ఓట్లు వేసి ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఎన్నికైన రామాచారినీ పోలీస్ సిబ్బంది మిత్రులు మిర్జా ఇనాయత్ బేగ్, మోటే నరేష్ పూలమా లలు శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ



సందర్భంగా రామాచారి మా ట్లాడుతూ కానిస్టేబుళ్ల సంక్షేమానికి, వారి సమ స్యల పరి ష్కారానికి ఎల్లప్పుడూ చేస్తానని తెలిపారు.

# 16వ వార్డులో సిసి రోడ్డు వెయ్యాలి,తాగునీటి నల్లాల సౌకర్యం కల్పించాలి

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 25:**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిసి రోడ్డు వేయాలని నిరసన వ్యక్తం చేయడమైనది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతు కాలనీవాసుల ప్రజల సౌకర్యార్థం సింగారపు అనిల్ ఇంటి ప్రక్క నుండి పాత పోలీస్ స్టేషన్ చైతన్య నగర్ కు వెళ్లే దారి గుంతలు గుంతలుగా ఉండి చినుకు పడితే నడవలేని పరిస్థితి ఉందని సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి జల్లె జయరాజు అన్నారు. గతంలో కూడా సంబంధిత పాలకులకు, అధికారులకు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువై నదని ఇప్పుడైనా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం లోనైనా ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మించి, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని , అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో మురికి కాలువల వెంబ డి, రోడ్ల వెంబడి దోమల మందు పిచికారి చేయాలని అధికారులను, సంబంధిత ప్రజా ప్రతినిధులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో



సిపిఎం పార్టీ నాయకులు చాగంటి కిషన్, కాల నీవాసులు నీరుడు పద్మ , ఇసంపల్లి డేవిడ్ రాజ్, సోమనరసమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం

- **అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ మండల శాఖ.**

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 25:**

తెలంగాణలో విద్యార్థులు ఎదుర్కొంటున్న న్యాయమైన,దీర్ఘకాలిక సమస్యలపై ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పందించకపోవడాన్ని ఆయన అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని బీజేపీ కేసముద్రం మండల శాఖ తీవ్రంగా ఖండిం చింది. విద్యార్థుల హక్కుల సాధన కోసం,వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షకు మద్దతుగా, రెండవ రోజున స్థానిక నాయకత్వం ఒక వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.బీజేపీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.విద్యార్థుల అపరిష్కృత సమస్యలపై కళ్లు మూసుకున్న ఈ మొండి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చూడాలని ఆ మహనీయుడిని ప్రార్థించారు.ఈ సంద ర్భంగా ఉప్పునూతల రమేష్ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నో సమస్యలపై ఎన్ని రకాలుగా ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు తెలిపినప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.వి ద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని



మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల శాఖ తరపున సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్,ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, శీలం శ్రీనివాస్, బానోత్ సంపత్, బానోత్ యాకూబ్,ఎలుబోయిన కరుణాకర్, చిత్తూజు చక్రధర్, కొండ్రెడ్డి వీరారెడ్డి, వల్లందాస్ నగేష్, వేల్పుల ఐలయ్య, తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- **అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్**
- **భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికా రులతో సైబరాబాద్ పోలీసుల సమన్వయ సమావేశం**

**సైబరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహిం చేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహిం చారు.సెప్టెంబర్ 14 నుంచి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు జరగనున్న గణేష్ ఉత్సవాలకు సంబంధించి గత ఏడాది ఏర్పాట్లు, ఎదురైన సమస్యలు, ఈ ఏడాది చేపట్టాల్సిన భద్రతా, మౌలిక వసతుల ఏర్పాట్లపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గత ఏడాది సైబరాబాద్ పరిధిలో సుమారు 25,000 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఈ ఏడాది కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.ఈ సమావేశం లో పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, హైడ్రా, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, జలమండలి, ఆర్టీసీ, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన తేదీ వంటి వివరాలను నిర్వాహకులు ముందుగానే స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో విగ్రహాలు, మండపాలు ఏర్పాటు చేయరాదని తెలిపారు. ప్రతి గణేష్ మండపం వద్ద నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండడంతో పాటు, అవసరమైన సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నిమజ్జన కార్యక్రమాలను సురక్షితంగా, సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన భద్రతా, అత్యవసర సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. నిమజ్జన మార్గాల్లో రోడ్ల మరమ్మతులు, అడ్డంకుల తొలగింపు, బ్యారికేడింగ్, లైటింగ్, పార్కింగ్, తాగునీరు వంటి ఏర్పాట్లతో పాటు అవసరమైన చోట సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రజలు, గణేష్ మండప నిర్వాహకులు పోలీసులకు, ఇతర ప్రభుత్వ శాఖలకు పూర్తి సహకారం అందించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, విజయ వంతంగా నిర్వహించాలని సీపీ కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన మాట్లాడుతూ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్లకు చెందిన అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది సమావేశంలో పాల్గొని గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం జరిగే మార్గాలను ముందుగానే పరిశీలించి, ఆయా మార్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసి అవస రమైన మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.ప్ర ధానంగా రోడ్లపై గుంతల మరమ్మతులు, లైటింగ్, డ్రైనేజీ సిల్టింగ్, అవసరమైన చోట జనరేటర్ల ఏర్పాటు, ప్రమాద కరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులను ప్రాధాన్యతగా చేపడతామని తెలిపారు. అలాగే, నిర్దేశిత ప్రాంతాల్లో తాత్కాలిక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేసి పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ – ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితులను పరిశీలించి అవస



రమైన చర్యలు తీసుకుంటారని చెప్పారు. భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడతామని తెలిపారు. సంబంధిత శాఖలు ముందుగానే తమ ఏర్పాట్లను పూర్తి చేస్తే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను సజావుగా నిర్వ హించవచ్చని పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఇంద్రేశం, ఇస్నాపూర్‌తో పాటు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో గత ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని చెప్పారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాఘవ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు ఉత్సవాల నిర్వహణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని అభినం దించారు. గతంలో ఎదురైన సమస్యలను పరిష్కరించి, ఈ ఏడాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గతంలో ఎదురైన సమస్యలు, అవసరమైన ఏర్పాట్లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై శాఖల వారీగా సమన్వయం చేసుకుని, సకాలంలో చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి శాఖ తరపున చేసే ఏర్పాటును వివరించారు, అలాగే ఉత్సవ కమిటీ వారు చెప్పిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, జాయింట్ సీపీ ట్రాఫిక్ సన్‌ప్రీత్ సింగ్, సీఎంసీ కమిషనర్ సృజన, సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సభ్యులు మహిపాల్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ్ సమితి సెక్రటరీ శశిధర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు రామరాజు, రమేష్, భాస్కర్, జీవన్ అదే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి – బీజేపీ లడాయి

- ప్రభుత్వ నిర్బంధాలు, పోలీసు ఆంక్షలు ఎదుర్కొని దీక్షను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు.
- ఆరోగ్యం క్షీణించడంతో వైద్యుల హెచ్చరికలు, ముఖ్య నాయకుల ఒత్తిడితో నిరాహార దీక్ష విరమణ.
- రూ. 15,000 కోట్ల బకాయిలు విడుదల చేసే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం ఆగదు: శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 25:**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తొక్కిపెట్టిన రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు చేపట్టిన మహా నిరాహార దీక్ష ప్రజా మద్దతుతో విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థుల జీవితాలను సంక్షోభంలోకి నెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహించిన ఈ పోరాటం కాంగ్రెస్ సర్కార్ పునాదులను కదిలించింది.ఈ ప్రజాస్వామ్య నిరసనను అణచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ కార్యకర్తల సంకల్పం ముందు అవి వీగిపోయాయి. మొదట ధర్నా చౌక్ వద్ద అనుమతి నిరాకరించడం, కనీసం బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముందు కూడా దీక్ష చేసుకోవడానికి పోలీసులు రిజెక్షన్ లెటర్లు ఇచ్చి అప్రజాస్వామికంగా అడ్డుకోవాలని చూశారు. కనీసం దీక్ష శిబిరానికి వైద్య బృందాన్ని, అంబులెన్స్ సేవలను కూడా ప్రభుత్వం నిరాకరించింది. అయితే ప్రభుత్వ నిర్బంధాలు, పోలీసు ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు పార్టీ కార్యాలయ ప్రాంగణంలోనే పట్టుదలతో నిరాహార దీక్షను ప్రారంభించి విజయవంతంగా కొనసాగించారు.ఈ మహా దీక్షకు రాష్ట్ర నలుమూలల నుంచి అనూహ్య స్పందన లభించింది. విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు, మేధావులు, కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉద్యమ గీతాలు, ఆటపాటలు, ధూంధాం సాంస్కృతిక ప్రదర్శనలతో నాంపల్లి రాష్ట్ర కార్యాలయ ప్రాంగణం సమరశంఖాన్ని తలపించింది. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, శాతవాహన యూనివర్సిటీలతో పాటు ప్రముఖ ఇంజనీరింగ్, మెడికల్, పాలిటెక్నిక్, ఆయుర్వేద, యూనాని, హోమియోపతి కళాశాలల విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి శ్రీ రాంచందర్ రావు గారికి ప్రత్యక్షంగా తమ ఆవేదనను తెలియజేసి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. యువమోర్చా (BJYM) క్షేత్రస్థాయిలో సేకరించిన 5 లక్షల మంది విద్యార్థుల సంతకాల పత్రాలను ఈ సందర్భంగా సమర్పించి కాంగ్రెస్ సర్కార్‌కు హెచ్చరిక జారీ చేసింది.ఈ పోరాటానికి రాజకీయ వర్గాలతో పాటు సమాజంలోని అన్ని రంగాలు కదం తొక్కాయి. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర పదాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షులు దీక్షా శిబిరానికి తరలివచ్చి మద్దతు పలికారు. వీరితో పాటు డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ అధ్యక్షులు, వివిధ విద్యాసంస్థల అధినేతలు, కాలేజీ యాజమాన్యాలు, అధ్యాపకులు, లెక్చరర్లు, ఉద్యోగులు, న్యాయవాదులు, డాక్టర్లు, కార్మిక సంఘాల నేతలు, ఎక్స్-సర్వీస్‌మెన్ సంఘాల ప్రతినిధులు తరలివచ్చి ఫీజు బకాయిల సాధనలో బీజేపీకి అండగా ఉంటామని ముక్తకంఠంతో చాటిచెప్పారు.

ఈ సందర్భంగా దీక్షా ప్రాంగణంలో బీజేపీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, రాహుల్ గాంధీ ద్వంద్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. "ఎన్నికలప్పుడు యూత్ డిక్లరేషన్ పేరుతో అనేక హామీలిచ్చి అశోక్ నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగ యువత కాళ్లు మొక్కి, బాండ్లు రాసిచ్చిన నాయకులు.. తీరా గద్దెనెక్కాక అదే విద్యార్థుల పొట్టకొడుతున్నారు. పేద బిడ్డల చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వమంటే చేతులెత్తేసి, ఢిల్లీ పెద్దలకు రాచ మర్యాదలు చేయడానికి మాత్రం వందల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల గోడు పట్టదు కానీ, హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ పర్యటనల పేరుతో విదేశాల్లో విహరించడానికి సమయం దొరుకుతుంది. ఇతర రాష్ట్రాల్లో తిరుగుతూ 'ఛాత్రోం కీ గూంజ్' అని విద్యార్థుల కోసం పోరాడుతున్నట్లు నాటకాలు ఆడే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పాలిత తెలంగాణలో విద్యార్థులు చేస్తున్న రోదన ఎందుకు వినపడటం లేదు? యువత కడుపు మండి తిరగబడితే ఏ ప్రభుత్వమైనా కూలిపోక తప్పదని చరిత్ర చెబుతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే కళ్లు తెరిచి రూ. 15,000 కోట్ల ఫీజు బకాయిలను పైసా పైసా చెల్లించకపోతే, విద్యార్థులతో కలిసి సచివాలయాన్ని ముట్టడించి కాంగ్రెస్ గద్దె దించుతామని నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరించారు.నిరంతర నిరాహార దీక్ష కారణంగా శ్రీ ఎన్. రాంచందర్ రావు గారి రక్తపోటు (BP) పడిపోవడం, షుగర్ లెవెల్స్ తగ్గడంతో ఆరోగ్యం క్షీణించింది. దీక్షా శిబిరానికి వచ్చిన వైద్య బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, దీక్షను కొనసాగిస్తే ఆయన ఆరోగ్యానికి ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధుల బలవంతపు విజ్ఞప్తి మేరకు, వైద్యుల సలహాను గౌరవిస్తూ శ్రీ రాంచందర్ రావు గారు నిమ్మరసం స్వీకరించి నిరాహార దీక్షను విరమించారు. దీక్షా శిబిరంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ గారి చేతుల మీదుగా, బీజేఎల్పీ నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, మల్కాజ్‌గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ గారు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ గారు మరియు ఇతర ముఖ్య నేతలు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారికి నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింపజేశారు. దీక్ష విరమణ అనంతరం శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు మాట్లాడుతూ.. "నిరాహార దీక్ష ముగిసినా, విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ పోరాటం ఆగదు. ప్రభుత్వం మొండివైఖరి వీడి రూ. 15,000 కోట్ల బకాయిలను పైసా పైసా చెల్లించేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం. విద్యార్థులకు న్యాయం జరగకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడించి కాంగ్రెస్ మెడలు వంచుతామని స్పష్టం చేశారు.

ఈ పోరాటానికి అండగా నిలిచిన విద్యార్థి లోకానికి, యువతకు, మేధావులకు, విద్యాసంస్థల ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో బీజేపీ శాసనసభా పక్ష నేత (బీజేఎల్పీ) శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసనమండలి పక్షనేత శ్రీ ఏవీఎన్ రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరుణ, రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య, శ్రీమతి రేఖా శర్మ, మల్కాజ్‌గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు, నిజామాబాద్ ఎంపీ శ్రీ ధర్మపురి అర్వింద్, చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్, ఎమ్మెల్యేలు శ్రీ పాల్వాయి హరీష్ బాబు, శ్రీ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, శ్రీ వెంకట రమణారెడ్డి, శ్రీ రాకేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా.ఎన్.గౌతం రావు, శ్రీ వీరేందర్ గౌడ్, శ్రీ వేముల అశోక్ తో పాటు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర పదాధికారులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, అనుబంధ మోర్చాల నేతలు మరియు పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో 86 శాతం లక్ష్యం పూర్తి..

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 25:**

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుంటూ వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు, ఉపాధి హామీ పనులు, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు.సచివాలయం నుంచి జిల్లా స్థాయి అధికారులతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని వివిధ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి , జిల్లా సీఈఓలు, డీఆర్డీఓలు, డీపీఓలు, అదనపు డీఆర్డీఓలు పాల్గొన్నారు.

### వన మహోత్సవంలో 86 శాతం పురోగతి

ఇతర శాఖల పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాలు ఇటీవల ప్రారంభమైనప్పటికీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముందుగానే ప్రారంభించి ఇప్పటికే 86 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని మంత్రి సీతక్క తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5.32 కోట్లకు పైగా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. ఇది గణనీయమైన పురోగతి అని పేర్కొంటూ, మిగిలిన లక్ష్యాన్ని ఎండాకాలంలోనే ఉపాధి హామీ కూలీల సహకారంతో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధం చేశామని, ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ తొలి వర్షాలు పడగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఇప్పుడు 86 శాతం లక్ష్యం పూర్తయిన నేపథ్యంలో నాటిన మొక్కలు ఏ మేరకు ఎదుగుతున్నాయి, వాటి మనుగడ ఎలా ఉంది అన్నదానిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు.వాగులు, వంకలు, రహదారులకు ఇరువైపులా, చెరువుల పరిసరాలు, శ్మశాన వాటికలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు తదితర ప్రాంతాలను వినియోగించుకుని మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు.

### ప్రతి మొక్కను కాపాడాలి

మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తయినట్లు భావించకుండా వాటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీతక్క సూచించారు. వర్షాలు లేని రోజుల్లో క్రమం తప్పకుండా నీరు అందించాలని, ప్రతి మొక్క చుట్టూ నీరు నిలిచేలా గుంటలు, తట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్టంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే ప్రత్యామ్నాయ మొక్కలు నాటి 100 శాతం మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది మొక్కల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.మొక్కలు నాటే కార్యక్రమంలో పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానిక వాతావరణానికి అనువైన దేశీయ జాతులైన ఇప్ప, తునికి, అడవి మామిడి వంటి మొక్కలను కూడా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు, వన్యప్రాణులకు కూడా ప్రయోజనం కలిగేలా కార్యక్రమాన్ని బహుళ ప్రయోజన కార్యక్రమంగా తీర్చిదిద్దవచ్చన్నారు.ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేసి వన మహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు.

### ఉపాధి హామీ కూలీలకు పని కల్పించడమే ప్రథమ బాధ్యత

ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందాలని, కూలీలు తమ నివాస ప్రాంతానికి సమీపంలోనే పని పొందేలా ప్రతి ఆవాసంలో తగిన పనులను ప్రారంభించాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీలో సరిపడా పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బందికి కూలీల సమీకరణ బాధ్యతలను స్పష్టంగా అప్పగించాలని అన్నారు. NMMS హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు.రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో కూలీలు ఉపాధికి సిద్ధంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో కూలీల హాజరు ఆశించిన స్థాయిలో లేదని మంత్రి పేర్కొన్నారు. తక్కువ పనితీరు ఉన్న మండలాలు, గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

### ఫార్మ్ పాండ్లు.. నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులు

మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని సీతక్క ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13,046 ఫార్మ్ పాండ్ల లక్ష్యానికి గాను 8,924 పనులు మంజూరయ్యాయని, అయితే గ్రౌండింగ్ పూర్తయినవి తక్కువగా ఉన్నాయని, పనుల వేగం పెంచాలని ఆదేశించారు.ఉపాధి హామీ ద్వారా కూలీలకు పని కల్పించడంతో పాటు ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, ఇతర నీటి సంరక్షణ పనులను భవిష్యత్ తరాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని అన్నారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాల రీచార్జ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, స్థానిక వాగులు, వంకలు, నీటి ప్రవాహ మార్గాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో VB-G RAM G కింద చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, నిల్వ చేసిన నీటిని పశువులు, ఇతర జీవజాలం దాహార్తిని తీర్చేందుకు కూడా ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.బోర్‌బావులు, మోటార్లపైనే ఆధారపడకుండా వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని, సాధ్యమైన చోట కాలువల అనుసంధానం, వాగులు వంకల నీటి వినియోగంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు.

### ఏజెన్సీ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యత

ఆదివాసీ, గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరిగేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఫార్మ్ పాండ్లను వెంటనే గ్రౌండ్ చేసి తక్కువ పనితీరు ఉన్న జిల్లాలకు ప్రత్యేక లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

### చేయూత పెన్షన్లపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన

చేయూత పెన్షన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. సెప్టెంబర్ నుంచి కొత్త పెన్షన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హతను నిర్ధారించాలని సూచించారు.అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ అందేలా చూడటంతో పాటు, మరణించిన వ్యక్తుల పేర్లపై పెన్షన్లు కొనసాగకుండా రికార్డులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని అన్నారు.

### మహిళా సంఘాల గౌరవం నిలిచేలా యూనిఫామ్‌ల తయారీ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌లను కుట్టే అవకాశం మహిళా సంఘాలకు లభించిందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చే విధంగా వినియోగించుకోవాలని అన్నారు.యూనిఫామ్‌లలో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నాణ్యతను కాపాడుతూనే నిర్ణీత సమయంలో సరఫరా పూర్తి చేయాలని సూచించారు. ఎక్కడా ఫిర్యాదులు రాకుండా, మహిళా సంఘాల పనితీరుకు ప్రశంసలు వచ్చేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.

### పనితీరును ప్రోత్సహించే వారికి గుర్తింపు

వన మహోత్సవం, ఉపాధి హామీ, నీటి సంరక్షణ తదితర కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి మంచి ఫలితాలు సాధించే అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కేవలం కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో ఫలితాలుగా చూపించాలని, ప్రతి కార్యక్రమం పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.గ్రామీణాభివృద్ధి అంటే కేవలం పనులు కల్పించడం మాత్రమే కాదని.. ఉపాధితో పాటు పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి, మహిళల ఆర్థిక సాధికారతను సమగ్రంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బీపీ మండల్ జయంతి సందర్భంగా బీసీల హక్కుల కోసం పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం

- బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతకు మండల్ కమిషన్ సిఫార్సులు చారిత్రాత్మకం: మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ వెలుతురు ఆగస్టు 25:**





బీసీల హక్కులు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బీపీ మండల్ జయంతి సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో వెనుకబడిన తరగతుల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి వారి అభ్యున్నతికి మార్గం చూపిన బీపీ మండల్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం లో మండల్ కమిషన్ సిఫార్సులు చారిత్రాత్మక మైలురాయిగా నిలిచాయని పేర్కొన్నారు. బీసీలు విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు పొందాలన్నదే మండల్ కమిషన్ లక్ష్యమని మంత్రి తెలిపారు. బీసీల అభివృద్ధికి రిజర్వేషన్లతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# భారత వ్యతిరేకి మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?: కిషన్‌రెడ్డి

**ఢిల్లీ వెలుతురు ఆగస్టు 25:**



అమెరికా పర్యటన అంశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియాలో సమావేశంలో ఆయన మాట్లాడారు. ''కేంద్రం అనుమతి రాకుండానే రేవంత్‌రెడ్డి ఆదరాబాదరాగా అమెరికా పర్యటన చేపట్టారు. అర్హతలేని వ్యక్తులను సీఎం తన పర్యటనలో కలవాలని నిర్ణయించుకున్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. యూఎస్ పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించడం సరికాదు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అమెరికా పర్యటనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. గతంలో మరికొందరు సీఎంల విదేశీ పర్యటనలకూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. సొంత పార్టీ సీఎంలకు కూడా అనుమతి ఇవ్వని సందర్భాలు ఉన్నాయి. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు.. వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశాంగశాఖ పరిశీలిస్తుంది. మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది. పాక్‌కు అనుకూలంగా ఉంటూ మన దేశంపై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ. భారత ప్రధాని మోదీని ఆయన గతంలో దూషించారు. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకునే పండుగలపై ఆంక్షలు విధించారు. అలాంటి వ్యక్తిని కలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. భారత వ్యతిరేకితో రేవంత్ భేటీ ఎందుకు? కేవలం పరిపాలనా పరమైన కారణాలతోనే విదేశాంగశాఖ రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తన స్థాయికి తగిన వారితో చర్చించాలి. విదేశాలకు సీఎం వెళ్లకుండా కూడా పెట్టుబడులు సాధించవచ్చు. అధికారులను పంపించి కూడా పెట్టుబడులు, ఒప్పందాలు సాధించవచ్చు'' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# సెప్టెంబరు 5, 6 తేదీల్లో బీజేపీ పెద్ద ఎత్తున నిరసన దీక్షలు

విద్యావ్యవస్థను ఈ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు నిర్వహించిన ఫీజుల బకాయి – బీజేపీ లడాయి 2 రోజుల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 45 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు దీక్షలు చేపట్టడంతో పాటు విద్యాసంస్థల్లో సంతకాల సేకరణ కూడా నిర్వహించినట్లు గుర్తుచేశారు. వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు, తాగునీరు లాంటి సదుపాయాలు లేవని, ఇక ట్రిపుల్ ఐటీ పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం 2000 మంది విద్యార్థులకు రూ.250 కోట్ల బడ్జెట్ ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం 9000 మంది విద్యార్థులకు కేవలం రూ.40 కోట్లు మాత్రమే కేటాయించిందని, 222 మంది ప్రొఫెసర్లు ఉండాల్సిన చోట కేవలం 19 మందితోనే విద్యావ్యవస్థను నెట్టుకొస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నలంద, తక్షశిల వంటి అత్యంత ప్రసిద్ధ చెందిన ప్రాచీన విశ్వవిద్యాలయాలను అందించిన చరిత భారతదేశానిదని అన్నారు. అలాగే భారత దేశంలో ఉన్న ఐఐటీ, ఐఐఎం వంటి అనేక విద్యా సంస్థల్లో చదువుకున్న అనేక మంది నేడు ప్రపంచాన్ని ఏలుతున్న అనేక సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం వంటి వాటిలో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో ఇన్ని సమస్యలు తాండవిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి అమెరికాలో పర్యటించడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అక్కడ ఎవరెవరిని కలిశారు, ఏయే విద్యాసంస్థలతో, కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారో తక్షణమే ప్రజలకు స్పష్టం చేయాలని, ఆ వివరాలను ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారని నిలదీశారు. ప్రభుత్వ తీరుకు, అవినీతికి నిరసనగా వచ్చే నెల 5, 6 తేదీల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పెద్ద ఎత్తున దీక్షలు చేపట్టనున్నట్లు మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోతే, భూ కుంభకోణాలపై చర్యలు తీసుకోకపోతే బీజేపీ పక్షాన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, విద్యార్థుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యంపై మహేశ్వర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు 'భూభారతి' పేరుతో అంతకంటే దారుణమైన దోపిడీకి తెరలేపిందని ఆయన ఆరోపించారు. ఈ భూభారతి ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున చీకటి దందా నడుస్తోందని, సెక్షన్ 22A కింద లక్షలాది ఎకరాల భూములను ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ధరణి పోర్టల్ పై వేసిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదని ప్రశ్నించిన ఆయన, ఈ కుంభకోణంలో రెవెన్యూ మంత్రిని సీఎం ఎందుకు కాపాడుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



# ఎల్ నినో ప్రభావం, NEET-PG ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక రంగం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. అంచనా వేయబడుతున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల (కాంటింజెన్సీ క్రాప్) ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ,పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులను సిఎస్ ఆదేశించారు.

### NEET-PG ప్రవేశ పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష

ఈ నెల 30వ తేదీన జరగనున్న NEET–PG ప్రవేశ పరీక్ష సజాఎల్ నినో ప్రభావం, NEET–PG ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక రంగం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ . జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. అంచనా వేయబడుతున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల (కాంటింజెన్సీ క్రాప్) ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ,పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులను సిఎస్ ఆదేశించారు.

### NEET-PG ప్రవేశ పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష

ఈ నెల 30వ తేదీన జరగనున్న NEET–PG ప్రవేశ పరీక్ష సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లాల్లో చేపడుతున్న ఏర్పాట్లను సీఎస్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. హైదరాబాద్, మేడ్చల్ –మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 30 సెంటర్లలో ఈ పరీక్ష జరగనున్నందున కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

### రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు :

తెలంగాణ టూరిజం 2047 పాలసీలో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. ప్రతి జిల్లాలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పరిశుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లాల ప్రత్యేకతలు, చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కి 27 స్పెషల్ టూరిజం ప్రదేశాలు(ఎస్ టిఎ)లను గుర్తించిందని, ఆ ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి టూరిజం సెక్టార్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని సిఎస్ అన్నారు. తెలంగాణ బ్రాండ్ ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు ఈ టూరిజం 20247 ప్రణాళికలు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. స్పిర్చువల్ , హెరిటేజ్, ఎకోటూరిజం, క్రాఫ్ట్స్ టూరిజం విస్తరణకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ సిఎస్(YATC) వాణిప్రసాద్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పోలీస్ శాఖ డిజి మహేశ్ భగవత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లాల్లో చేపడుతున్న ఏర్పాట్లను సీఎస్ సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, రవాణా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. హైదరాబాద్, మేడ్చల్ –మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 30 సెంటర్లలో ఈ పరీక్ష జరగనున్నందున కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు :

తెలంగాణ టూరిజం 2047 పాలసీలో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ సూచించారు. ప్రతి జిల్లాలో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పరిశుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లాల ప్రత్యేకతలు, చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కి 27 స్పెషల్ టూరిజం ప్రదేశాలు(ఎస్ టిఎ)లను గుర్తించిందని, ఆ ప్రదేశాలను మరింత అభివృద్ధి చేసి టూరిజం సెక్టార్ ను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని సిఎస్ అన్నారు. తెలంగాణ బ్రాండ్ ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేందుకు ఈ టూరిజం 20247 ప్రణాళికలు ఎంతో ఉపయోగపడుతాయని ఆయన అన్నారు. స్పిర్చువల్ , హెరిటేజ్, ఎకోటూరిజం, క్రాఫ్ట్స్ టూరిజం విస్తరణకు అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ సిఎస్(YATC) వాణిప్రసాద్, వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా చొంగ్తూ, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పోలీస్ శాఖ డిజి మహేశ్ భగవత్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# భూసేకరణకు రూ.6 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ

- నెల నుంచి నెలన్నరలో పెండింగ్ ప్రక్రియలను కొలిక్కి తేవాలి
- ప్రతిరోజూ భూసేకరణ పురోగతిని సమీక్షించాలి
- కలెక్టర్లు—చీఫ్ ఇంజినీర్లు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పనిచేయాలి

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 25:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం–పునర్నిర్మాణం (ఆర్అండ్ఆర్) , అటవీ అనుమతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అవసరాల కోసం దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, నీటి పారుదల, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ ప్రక్రియలపై సమగ్రంగా సమీక్షించారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఈ అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారని, నిధుల కొరత కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు పనులూ నిలిచిపోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు."సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి. నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత అవసరాలకు దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే తొలి విడతలో సుమారు రూ.1,056 కోట్లు, అనంతరం మరో రూ.1,500 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు.

### నెలన్నరలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత పెండింగ్ ప్రక్రియలను రాబోయే నెల నుంచి నెలన్నర వ్యవధిలో గణనీయంగా పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన ప్రతిపాదనలు, అవార్డులు, టోకెన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు."మీరు ప్రక్రియ పూర్తి చేయండి... టోకెన్లు సమర్పించండి. డబ్బులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు" అని మంత్రి స్పష్టం చేశారు.

### పీడీ ఖాతాలో కాదు... రైతు ఖాతాలో పడితేనే ఫలితం

ప్రభుత్వం నిధులు విడుదల చేసి జిల్లా ఖాతాలకు పంపించ డంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించరాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు."డబ్బులు కలెక్టర్ పీడీ ఖాతాలోనో, మరో ప్రభుత్వ ఖాతాలోనో ఉండిపోతే నిధులు విడుదల చేసిన ప్రయోజనం ఏముంటుంది? భూమి కోల్పోయిన రైతు, నిర్వాసిత కుటుంబం చేతికి పరిహారం చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు" అని స్పష్టం చేశారు.జిల్లా, భూసేకరణ కార్యాలయాలకు చేరిన నిధులను అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వెంటనే బదిలీ చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ప్రభుత్వ విజయాన్ని ఖాతాల్లో ఉన్న నిధులతో కాకుండా భూములు కోల్పోయిన వారికి వాస్తవంగా అందిన పరిహారంతోనే కొలుస్తామని స్పష్టం చేశారు.రాబోయే మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు 40 వేల ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని, ఇందుకు సుమారు రూ.6,150 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,000 కోట్లకు పైగా నిధులు వివిధ భూసేకరణ కార్యాలయాలు, జిల్లా ఖాతాల్లో వివిధ దశల్లో ఉండి పంపిణీ కావాల్సి ఉందని సమీక్షలో వెల్లడైంది.

### రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణకే కేటాయించండి

ప్రతి జిల్లా కలెక్టర్ రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణ పురోగతిని వ్యక్తిగతంగా సమీక్షించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూసేకరణ అధికారులు, నీటిపారుదల ఇంజినీర్ల మధ్య తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.చీఫ్ ఇంజినీర్లు కూడా తమ బాధ్యతను కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం చేసుకోకుండా, భూసేకరణ నుంచి ఆర్అండ్ఆర్, అటవీ అనుమతుల వరకు ప్రతి అంశంలో చొరవ చూపాలని సూచించారు.అవార్డులు పూర్తయిన వెంటనే మ్యూటేషన్, ఎన్‌కంబ్రెన్సుల తొలగింపు, సేకరించిన భూమిని అధికారికంగా నీటిపారుదల శాఖకు అప్పగించడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఆదేశించారు.

### గౌరవెల్లిపై వారం రోజుల్లో ప్రత్యేక సమీక్ష

గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిధులు అందించినప్పటికీ క్షేత్రస్థాయిలో కొన్ని ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. సంబంధిత కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు సంయుక్తంగా సమావేశమై పెగ్ మార్కింగ్, భూసేకరణ, ఆర్అండ్ఆర్, న్యాయపరమైన సమస్యలు, నిర్మాణం, కాలువ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.గౌరవెల్లి ప్రాజెక్టుపై వారం రోజుల తర్వాత ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు.

### బస్వాపూర్‌లో 5 టీఎంసీల నిల్వపై అధ్యయనం

బస్వాపూర్ రిజర్వాయర్‌లో 5 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు పరిమిత అదనపు పనులతో అవకాశం ఉందా అన్న అంశాన్ని అధికారులు పరిశీలించాలని మంత్రి సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో సంప్రదించి సాంకేతిక, ఆర్థిక అంశాలపై సమన్వయ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో తాను, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ. శ్రీధర్ కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లకు నేరుగా అందుబాటులో ఉంటామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

### ప్రజాప్రతినిధుల వినతులకు తప్పనిసరిగా స్పందించాలి

మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమర్పించే వినతులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో స్పందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏదైనా ప్రతిపాదనను ఆమోదించడం సాధ్యం కాకపోయినా, అందుకు గల కారణాలను సంబంధిత ప్రజాప్రతినిధికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన వినతులపై నెలకు రెండుసార్లు సమీక్ష నిర్వహించి, తీసుకున్న చర్యలను తెలియజేయాలని ఆదేశించారు.పూర్తయిన భూసేకరణ వివరాలు, కొత్తగా సమర్పించిన టోకెన్ల సమాచారాన్ని ప్రతిరోజూ కార్యదర్శి కార్యాలయానికి పంపించాలని, తద్వారా వాటిని సమీకరించి ఆర్థిక శాఖ స్థాయిలో తదుపరి చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.

### వారం—పది రోజుల్లో మరో సమగ్ర సమీక్ష

భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతుల పురోగతిపై వారం నుంచి పది రోజుల్లో మరో సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. ఆ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొనే అవకాశం ఉందన్నారు."ప్రభుత్వం నిధులను సిద్ధంగా ఉంచింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇదొక మంచి అవకాశం. ప్రతి శాఖ చిత్తశుద్ధితో, సమన్వయంతో, యుద్ధప్రాతిపదికన పనిచేయాలి. చివరికి ప్రతి రూపాయి భూమి కోల్పోయిన రైతు చేతికి చేరాలి. అప్పుడే సాగునీటి ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతాయి" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com